

2వ పేజీలో...

## పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పులిగుండాల ప్రాజెక్ట్ పరిసరాల్లో కాటేజీల నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 16, ఏప్రిల్ 2026 16 పేజీలు





### విద్య, వైద్య రంగాలలో భారీ నిధులతో ప్రజలకు

# మెరుగైన సేవలు

**సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వం భారీ పెట్టు బడులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లిలో 34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్ 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని

2వ పేజీలో...

- సత్తుపల్లిలో ఒకేరోజు మూడు ఆసుపత్రులు ప్రారంభం...
- రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 14 వేల అదనపు స్పెషాలిటీ పడకల ఏర్పాటు..
- జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం...
- ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల కు పెంచిన ప్రభుత్వం...
- నిలిచిపోయిన ఆసుపత్రులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చాం
- సత్తుపల్లిలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి



# రోడ్డు ప్రమాదంలో.. జావీద్ మృతి



- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి
- నివాళులర్పించిన పువ్వాడ అజయ్, పలు పార్టీల నేతలు
- శోకసంద్రంలో జావిద్ అభిమానులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు
- నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ బుధవారం సూర్యపేట జిల్లా కేంద్రం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో

2వ పేజీలో...



16వ పేజీలో...

### ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగంపై

# కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరగాలి...
- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను

## విద్య, వైద్య రంగాలలో భారీ నిధులతో ప్రజలకు మెరుగైన సేవలు

మొదటి పేజీ తరువాయి..

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు నేడు ఇదే నియోజకవర్గంలో ఒక 50 పడకల ఆసుపత్రి, మరో 30 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం, విద్యుత్ శాఖకు సంబంధించి పలు విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎకో టూరిజం ప్రాంతాన్ని పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. నేడు ప్రారంభమైన ఆస్పత్రులు ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్య, వైద్య రంగాలపై అధికంగా పెట్టుబడి పెడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు 14 వేల అదనపు పడకలు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలు కూడా విద్య అందుకోవాలని లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. డిజిటల్ విద్యా, క్రీడలు, కల్చరల్ యాక్టివిటీస్ అందుబాటులో ఉండేలా ఆ స్కూల్స్ నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జెస్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షలకు పైగా విద్యార్థుల కోసం రాబోయే జూన్ 2 నుంచి అల్పాహార పథకం ప్రారంభిస్తామని తెలిపారు. నైపుణ్య విద్య ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను మంజూరు చేసి యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అడ్వాన్స్ సెంటర్ లను దానికి అనుబంధంగా చేయడం చేస్తున్నామని అన్నారు. ఏటీసీ సెంటర్లలో వివిధ కోర్సులు చేసే విద్యార్థులకు ప్రతినెల 2 వేల రూపాయల స్కాలర్షిప్ అందిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ ఆధారితమైన జిల్లా అని, ఇక్కడ రైతుల కోసం గత కాంగ్రెస్ హయాంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఆయకట్టు తీసుకొని వచ్చామని, నేడు మన ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి వసతి కల్పించడం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టిందని, ప్రస్తుతం జిల్లాలో 3,40,000 ఎకరాలకు ఆయకట్టు ఉంటే, అదనంగా మరో 3 లక్షల 16 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు నీరు అందించేందుకు ప్రభుత్వం 2500 కోట్లు విడుదల చేశామని అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన మూడు ఆసుపత్రులను వేగంగా పూర్తి చేసి నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని, కల్లూరు లో 50 పడకలు, పెనుబల్లి 30 పడకలు, సత్తుపల్లి లో 100 పడకల ఆసుపత్రులు నేడు ప్రారంభిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్యుల కొరత తగ్గించేందుకు వెంటనే అవసరమైన నియామక ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్లు ఖర్చు చేస్తూ దాదాపు 25 ఎకరాల విస్తీర్ణంలో 2500 మంది వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇండియా సమీకృత గురుకులాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు తప్ప పేదలకు ఇండ్లు కట్టలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, త్వరలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 64 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నేడు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి, అశ్వారావు పేట, సమీపంలోని ప్రాంత ప్రజలకు ఇక్కడి 100 పడకల ఏరియా ఆసుపత్రి ఉపయోగ పడుతుందనిఅన్నారు. సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, కార్పొరేట్ దీటుగా అనేక సేవలు అందిస్తామని అన్నారు. మంత్రి వర్యుల ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ పద్ధతిన వైద్యుల భర్తీ పూర్తి చేసి ఖాళీ లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూఒకే రోజు 3 ఆసుపత్రులను సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో డయాలసిస్ 5 పడకలు మాత్రమే ఉండేవని నేడు వాటిని 10 పడకలకు పెంచడం జరిగిందని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. సత్తుపల్లి ఆసుపత్రి వైద్యుల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, వివిధ ప్రత్యేక వైద్యులు కూడా సత్తుపల్లి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటా రని, అత్యవసర చికిత్సలు ఇకనుంచి సత్తుపల్లి నుంచే అందుబాటులో ఉంటాయని, ఈ ఆసుపత్రి ప్రారంభించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ కుమార్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వ రరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయి డు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, ఏరియా హాస్పటల్ సూపరింటెంట్ డాక్టర్ సురేష్ నారాయణ,చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ భాష, బొంతు సుమలత వేణు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ,తహసీల్దార్ కుందూరు లక్ష్మి, ఎంపీడీఓ సిహెచ్ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ జావేద్ మృతి

మొదటి పేజీ తరువాయి..

దుర్మరణం చెందారు. తన సొంత కారులో ఖమ్మం నుండి హైదరాబాద్ వెళుతుండగా సూర్యాపేట సమీపంలో డివైడర్ కు ఢీకొని పక్కనే ఉన్న పొలంలోకి కారు తీసుకువెళ్లి పల్టీ కొట్టడంతో జావీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయన దుర్మరణం చెందారని విషయం తెలుసు కున్న ఖమ్మం కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు, స్నేహితులు కార్యకర్తలు హుటా హుటిన సూర్యాపేటకు తరలి వెళ్లారు. సూర్యా పేట ప్రభుత్వ ఆసుపత్రిలో జావిద్ ను చూసి కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం అక్కడి నుండి ఖమ్మంలోని తన స్వగృహానికి జావిద్ మృతదేహాన్ని తరలించారు. జావిద్ కి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జావీద్ మృతి పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తమ ను తీవ్రంగా కలచివేసిందని మంత్రులు పేర్కొ న్నారు. అదేవిధంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జావిద్ మృత్యాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు జిల్లాకు చెందిన పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు జావిద్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వెలిబుచ్చారు అంతేకా కుండా పలు పార్టీలకు చెందిన నాయకులు కార్య కర్తలు జావిద్ మృదయానికి నివాళులర్పించారు.

### ఖమ్మం రాజకీయాలలో జావీద్‌ది చెరగని ముద్ర

చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అంచలంచెలుగా ఎదిగిన మహమ్మద్ జావిద్ మృతి చెందడం ఆ పార్టీ కార్యకర్తలను విస్మయానికి గురిచేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో జావీద్ కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడిగా ఉండి అనేక ఉద్యమాలకు, పోరాటాలకు శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఖమ్మం నియోజకవర్గం లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ప్రజలలో సంపాదించుకున్నాడు. నిస్వార్థపరుడు, నిగర్వి అందరితో కలిసిమెలిసి ఉండే జావీద్ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర విచారాన్ని కలిగించింది. సోమవారం ఖమ్మం లోని డిసిసి కార్యాలయంలో జరిగిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న జావీద్ అంతలోనే తమను వదిలి వెళ్తాడని ఎవరు ఊహించలేదు. రాజకీయాలకి అతీతంగా అన్ని పార్టీల నాయ కులతో, కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి జావీద్. వివాదాస్పద రహితుడిగా ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే జావీద్ మరణం అందరిని కలిసివేసింది. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశాడు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**పెనుబల్లి, ఏప్రిల్ 15,ప్రభాతవార్త**

పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట గ్రామంలోని పులిగుండాల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్, వాటర్ ఫాల్స్, జంగిల్ సఫారీ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే, డి.ఎఫ్.ఓ. లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కనకగిరి హిల్స్ అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పనుల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే కాలపట్టికను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3 గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించి మిగిలిపోయిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, సాధ్యమైతే ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని, మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. మనకు అవసరమైన ఆక్సిజన్ చెట్ల నుంచే లభిస్తుందని, మనిషి అవసరాలకు ఉపయోగించే మంచం వంటి అనేక వస్తువులు కూడా చెట్ల నుంచే వస్తాయని తెలిపారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం, మంత్రులు ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు, నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. మన చుట్టూ ఉన్న అందమైన ప్రకృతిని కాపాడేందుకు అధికారులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలి

### అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త**

రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలని అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు అరైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమం నగరంలోని శ్రీ జూనియర్ కాలేజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇది ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం వంటి నిబంధనలు



పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుం దన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. చిన్న నిరక్ష్యప్లు చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తామని, హెల్మెట్/సీటు బెల్ట్ ధరిస్తామని, మద్యం తాగి వాహనం నడపమని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !!ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్టివో రాజశేఖర్, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సిఐలు భానుప్రకాష్, కరుణాకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, రాజిరెడ్డి, సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మీసేవ సెంటర్ లపై ఏసీబీ అధికారుల తనిఖీలు

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ అధికారులు మీసేవ సెంటర్లపై చేస్తున్న దాడుల్లో భాగంగా బుధవారం ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని తాసిల్దార్ కార్యాలయం దగ్గరలోని మీసేవ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఏసిబిడి ఎస్పి వై రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో పలు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాక మీసేవ సెంటర్లలో జరుగుతున్న లావాదేవీలపై ఆరా తీశారు. వివిధ రకాలుగా మీసేవ సెంటర్లు ఆన్లైన్ లో చేసిన దరఖాస్తులు వేటి వేటికి చేశారనేది నిర్వాహకుల ను అడిగి తెలుసుకున్నారు. మరి ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయం సమీపాన ఉన్న మీ సేవ సెంటర్ లో దాడులు జరగడం వల్ల ఏసీబీ అధికారుల దాడులకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ దాడుల్లో డీఎస్పీ తో సహా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం..
## ప్రియుడి ఇంటి ముందు యువతి బైఠాయింపు

**కట్నం కోసం పెళ్లికి నిరాకరణ**

**న్యాయం కోరిన యువతి,**

**తల్లిపై దాడి బాలాజీ తండాలో ఉద్రిక్తత**

**సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**

ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



ప్రేమ పేరుతో మోసం చేసి ముఖం చాటేసిన యువకుడి ఇంటి ముందు యువతి బైఠాయించిన సంఘటన ఇల్లెందు మండలం ధనియాలపాడు పంచాయతీ బాలాజీ తండాలో జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్లో బుధవారం యువతి బంధువులు మాట్లాడుతూ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేగుల తండా కు చెందిన యువతి తన అమ్మమ్మ స్వగ్రామమైన బాలాజీ తండాలో కొద్ది రోజులు ఉంది. ఈ క్రమంలో బాలాజీ తండాలోని సునావత్ మహేందర్ తో నాలుగేళ్లుగా ప్రేమాయణం కొనసాగింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా ప్రేమ వివాహం చేసుకుంటే కట్నం రాదని దురుద్దేశంతో యువతికి దూరమవుతూ వచ్చాడు. ఫోన్ చేస్తే స్పందించకపోవడం వల్ల యువతి మనస్థాపానికి గురై ఉరివేసుకుని చనిపోయేందుకు సిద్ధపడింది. యువతి తల్లి విషయం తెలుసుకుని యువకుడి తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లి చేసేందుకు నాలుగు రోజులుగా యువకుడి స్వగ్రామానికి పెద్దలతో వచ్చింది. నాలుగు రోజులుగా రేపు మాపు అంటూ కాలం వెళ్ళబుచుతున్న తరుణంలో బుధవారం యువతి ప్రియుడు ఇంటి ముందు బైఠాయించింది. దీంతో యువకుడి కుటుంబ సభ్యులు యువతని, యువతి తల్లి పై దాడి చేశారు. ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా యువతి మాట్లాడుతూ తనకు న్యాయం చేయాలని నాలుగేళ్లుగా ప్రేమ పేరుతో మోసం చేశాడని పేర్కొంది. న్యాయం కోసం ఇంటికి వస్తే తనతో పాటు తన తల్లినీ విచక్షణారహితంగా కొట్టారని ఏడ్చుకుంటూ తెలిపింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న ఆర్లగూడెం గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి అందులో మహాదేవపురం గ్రామానికి చెందిన కిరణ్ అనే యువకునికి కాలు విరిగింది మండల పరిధిలోని చెరుపల్లి గ్రామం నుండి ముగ్గురు యువకులు మహదేవపురం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో చిన్న ఆర్లగూడెం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపక్కనే ఉన్న గోతిలో పడింది దీంతో కిరణ్ అనే యువకునకు కాలు విరిగింది మరో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈ.ఎం.టి వెంకట్ పైలెట్ క్రాంతి లు సంఘటన స్థలం వద్దకు వెళ్లి ప్రాథమిక చికిత్సలు నిర్వహించి అనంతరం 108 వాహనం ద్వారా భద్రాచలం తరలించారు

## పాముకాటుతో మహిళ మృతి

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో పాము కాటుతో ఒక మహిళ మృతి చెందిన దుర్ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన పంది వీరలక్ష్మి ్మ (40), భర్త: నరసింహారావు, బుధవారం ఉదయం తమ వ్యవసాయ పొలంలో మొక్కజొన్న కంకులు విరుస్తుండగా పాము కాటుకు గురయ్యారు. తీవ్ర ప రి స్థితిలో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందినది. ఈ ఘటనపై ధరకాస్తు అందగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పొదిలి వెంకన్న తెలిపారు



## 33.6 కేజీల ఎండు గంజాయి పట్టివేత

భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని కొల్లుగూడెం ఇసుక ర్యాంపు వద్ద బుధవారం ఎక్సైజు ఎన్ఫోర్సుమెంటు ఎస్సై చావా శ్రీహరి, సిబ్బంది కలిసి భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా 33.6 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నారు. అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన కారును తనిఖీ చేయగా దానిలో గంజాయి లభ్యమైంది. దీంతో కారుకు సంబంధించిన వారి కోసం పరిసర ప్రాంతాల్లో గాలించగా ఎవరు కనిపించలేదు. కేసు నమోదు చేసి కారును స్టేషన్కు తరలించారు. ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు రమేష్బాబు, వీరబాబు, ప్రసన్నకుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తిని అప్పగించిన ఆటో డ్రైవర్

భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలలో తప్పిపోయిన వ్యక్తి గురించి సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేయగా గమనించిన ఆటో డ్రైవరు ఆ వ్యక్తిని నేరుగా పోలీసు స్టేషన్కు తీసుకువచ్చి అప్పగించిన సంఘటన ఇది. భద్రాచలంలో రామాలయ దర్శనం కోసం వచ్చిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యుల నుంచి విడిపోయి ఎటువెళ్లాడో అర్థం కాలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు ఈ విషయమై స్థానిక వాటసప్ గ్రూపుల్లో విస్తృత ప్రచారం చేశారు. దీంతో రాజుపేట కాలనీకి చెందిన బానోతు ఆనంద్ అనే ఆటో డ్రైవరు తప్పియిన వ్యక్తి తనకు తారస పడటంతో ఆ వ్యక్తిని నేరుగా పోలీసు స్టేషన్కు తీసుకొచ్చి అప్పగించారు. దీంతో భద్రాచలం సీఐ నాగరాజు, ఎస్సై జి.స్వప్నలు అభినందించి ఆనంద్కు నగదు పారితోషకం బమతిగా అందజేయడంతో పాటు పోలీసు శాఖకు సహకరించిన ఆనంద్కు అభినందనలు తెలిపారు.

## రైతుల సంక్షేమం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసమే పినపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పినపాకలో బుధవారం సర్పంచ్ ధాన్యన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప శ్రీనివాస్, తేళ్ళపుట్ట మాధవి, గోపాలరావు, అమరం రాము, గుర్రం నాగేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఏసిపిను సన్మానించిన జక్కంపూడి

తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో రోడ్డు భద్రతా నివారణ కార్యక్రమంలో భాగంగా సిసిఎస్ ఏసిపి ఆధ్వర్యంలో గ్రామస్థుల చేత ప్రమాణం చేయించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏసిపి, ఎస్సైలను కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, బిల్లుపాడు సర్పంచ్ ఎనిక కృష్ణవేణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, నాయకులు జక్కంపూడి రమేష్, డాక్టర్ రామకృష్ణ, ఎనిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఆశీర్వాద పండుగలు

తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఇమ్మానియేల్ పెంట్ కోస్టల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశీర్వాద పండుగలు మూడవ రోజు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవ. బెజవాడ అసావు తదితరులు పాల్గొని ప్రసంగించగా దైవ సేవకులచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు**

**రైతుల అభివృద్ధి సంక్షేమానికి**

**ప్రజాపాలన ప్రభుత్వం ప్రాధాన్యత**

**సబ్సిడీ తో వ్యవసాయ పనిముట్లు**

**ప్రతి కుటుంబానికి బీమా పథకం**

**రూ.2400 మద్దతు ధరకు**

**మొక్కజొన్నలు అమ్ముకొవాలి**

**మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు**

**విన్నవించిన పలు గ్రామాల రైతులు**

కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రభుత్వం రైతులు ఎవరు నష్టపోకూడదని రైతులకు సరైన గిట్టుబా టు ధర కల్పించాలని తీసుకున్న నిర్ణయం లో భాగంగా కామేపల్లి ప్రాథమిక వ్యవసా య సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లో కొత్త లింగాల గ్రామంలో ఏర్పాటు చేసి న మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ను ఇ ల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవా రం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు, రైతులతో కలసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందుబాటులో నెలకొల్పిన కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధరకు కేంద్రంలో మొక్కజొన్నలను రైతులు అమ్ము కోవాలని కోరారు. దళారీల బారిన పడి నష్టపోవద్దని అన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సబ్సిడీపై వ్యవసా య పనిముట్లు కూడా అందజేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి బీమా పథ కాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఈ సం దర్భంగా పలు గ్రామాలకు చెందిన రైతు లు మొక్కజొన్నల కొనుగోలు కొరకు కొనుగో లు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమి టి చైర్మెన్ బానోత్ రాంబాబు, మార్కెట్ క మిటి డైరెక్టర్ లు మాలోత్ బావ్ సింగ్, జి.గబ్రు నాయక్, అత్మకమిటి డైరెక్టర్ ద మ్మాలపాటి సత్యనారాయణ, మార్కెటింగ్



పర్సన్ ఇంచార్జ మేరి, సొసైటి సీఈఓ గాదె నాగయ్య, సర్పంచ్ లు ధారావత్ అనురా ధ, కమలా దేవయ్య, రెడ్యా నాయక్, జి.భా షా, కిన్నెర న ు జా త , ఎ ం వీ డీ ఓ జి.రవింద ర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఏవో బి. తారా దేవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, నాయకులు ధనియాకుల హనుమంతరావు, రాంరెడ్డి జగన్నాధ రెడ్డి, షేక్ ఫత్తే మహ్మద్, నల్ల మోతు లక్ష్మయ్య, ఏపూరి మహేందర్ కు మార్, గుజ్జర్లపూడి రాంబాబు, రైతులు, గ్రామస్తులు, ఏఈవోలు బి.జగదీష్, భాస్కర్, దీపక్ రెడ్డి, పి.వేదిత, ఉష, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాలో యూత్‌కాంగ్రెస్ నేతలు

**- తాజాగా పోలీసులకు చిక్కిన ఓ కీలక నేత ..?**

**- ఇసుక విషయంలో ఆరోపణలు కోకొల్లలు**

**- కొందరు వార్డుమెంబర్లకు సైతం వాటా ఉందని వినికిడి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

అక్రమ ఇసుక రవాణాలో కొందరు యూత్ కాంగ్రెస్ నేతలు జోక్యం చేసుకుని అధిక అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఇటీవల అనేక ఆరోపణలు వెల్లుత్తుతున్నాయి. ముఖ్యంగా ఎడ్లబండ్ల ద్వారా ఇసుక రవాణా చేసే ఇసుకాసురుల వద్ద నుంచి వారం వారం ముడుపులు ముట్టచెప్పాలని, లేదంటే ఇసుక రవాణా జరగనివ్వమని బెదిరించగా .. చివరికి ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా తాజాగా యూత్ కాంగ్రెస్‌కు చెందిన ఓ కీలక నేత ట్రాక్టర్ ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. వివరాలలోకి వెళితే ..

కాంగ్రెస్ పార్టీలో కొందరు నేతలు చేస్తున్న వింత చేష్టలను చూసి మేము కూడా తక్కువ కాదు అని, మేము కూడా చేయగలం అంటూ రెచ్చిపోతున్నట్లు అక్కడి మరికొందరు నేతలు గుసగుసలాడుతున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాచలంలో భవన నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యమైనది ఇసుక. అటువంటి ఇసుక భద్రాచలంకు తలాపునే ఉన్నా ... అధికారికంగా ఇసుకను దిగుమతి చేసుకోవడానికి ఎలాంటి అనుమతులు లేవు. అదే అదునుగా చేసుకున్న యూత్ కాంగ్రెస్ అక్రమ ఇసుక రవాణాను ఎంచుకున్నట్లు తెలిసింది. మొదటిగా ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను రవాణా చేసే వారి నుంచి వారం లేదా నెల వారీ ముడుపులు ముట్టచెప్పాలని బెదిరించారని, ఈ విషయంలో కొందరు వార్డు మెంబర్లు సైతం చేతులు కలిపినట్లు తెలిసింది. అదేవిధంగా వీరిని చూసిన మరికొందరు యూత్‌కాంగ్రెస్ నేతలు ఏకంగా ట్రాక్టర్లనే గోదావరి గర్భంలోకి దింపి అక్రమ రవాణా చేస్తున్నట్లు వినికిడి. ఈ క్రమంలోనే ఆ కీలక నేత పోలీసులకు పట్టుబడ్డట్లు తెలిసింది.

**- ఆరోపణలా .. వాస్తవాలా ..? అడ్డుకట్ట పడేదెలా**

ఎప్పుడూ లేని యూత్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇంత అధ్వానంగా ఆరోపణలు ఎదుర్కోవడం మొదటిసారి. భద్రాచలం మొత్తం గుసగుసలాడుతున్నా ఇంత వరకు ఈ అంశంపై ఎవ్వరూ కూడా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఆరోపణలు అయితే వాటిపై స్పందించి అటువంటిది ఏమీ లేదని చెప్పాలి కానీ మౌనం వహించడం పట్ల ఈ అంశం వాస్తవమేనని ప్రజలు అనుకుంటున్నారు. ఇటువంటి ఆరోపణలపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి నిజనిజాలను తెలుసుకుని ప్రజల మనస్సుల్లో మెదులుతున్న సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు సైతం స్పందించి త్వరిత గతిన ప్రజలకు అందుబాటులోకి ఇసుకను తీసుకుని వచ్చి భద్రాద్రి అభివృద్ధికి దోహద పడాలని ప్రజలు కోరుతున్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి రామాలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

**- భక్తులకు అన్ని రకాల సౌకర్యాలతో ఆలయ విస్తరణ పనులు**

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భద్రాచలం,ప్రభాతవార్త:** దక్షి ణ అయోధ్యగా పేరుగాంచిన



భద్రాచలం రామాలయ విస్తరణ 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విస్తరణ పనుల పురోగతి , మాస్టర్ ప్లాన్ , ఇతర అంశాలపై ఆర్.అండ్.బి. ఈఎన్‌సీ మోహన్ నాయక్, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి , ఐటీడీఏ పీవో బి.రాల్, దేవస్థానం ఈవో దామోదర్‌రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తరామదాసు కాలం నాటి ప్రధాన ఆలయం మినహా మిగత ఆలయాన్ని మొత్తం అభివృద్ధి చేస్తున్నామని, ఆగమ శాస్త్ర ప్రకారము నిష్ణాతులైన శిల్పులతో ఆధ్యాంతం శిల్పకళా నైపుణ్యం ఉట్టిపడేలా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. దేవస్థానం రీ మోడలింగ్ చేయడానికి ప్రధానంగా ఆర్కిటిక్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, అర్చకులు పూర్తిగా పరిశీలించి దానికి కావలసిన అన్ని రకాల మెటీరియల్ తెప్పించి గోదావరి



పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన నాణ్యతగా పనులు పూర్తిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా డిజైన్ చేస్తున్నామని అన్నారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పనులు మాత్రం శాస్త్రోచితంగా జరపాలని, భక్తులకు విశాలవంతంగా ఉండేలా మాడవీధులలో పుట్టపాతులు ఏర్పాటు చేయాలని, డిజైన్ పూర్తి స్థాయిలో కాంక్రీట్ వాడకాన్ని తగ్గించి రాతి మరియు మెటల్ మెటల్ ఉపయోగించి కట్టడాలు నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. భక్త రామదాసు కట్టించిన దానికి పవిత్రతకు భంగం కలగకుండా నిర్మాణాలు చేపట్టి, ప్రతి చోటా వెంటిలేషన్ దెబ్బతినకుండా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలు గడువు దగ్గర పడుతున్నందున గురువారం నుండి 24 గంటలు మాడవీధుల విస్తరణ పనుల మీదనే దృష్టి సారించాలని, కళాకారులోపు మాడవీధుల విస్తరణకు సంబంధించిన టెండర్ల పనులు పూర్తి కావాలని, అవసరమైతే ఆర్కిటిక్ సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం పూర్తిస్థాయిలో మాడవీధుల విస్తరణ పై ప్రత్యేక దృష్టి సారించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఐటీడీఏ పీవో బి రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూనెం కృష్ణ పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలి


- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష

- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లోని వాసవి ఫంక్షన్ హాల్ లో బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారుల తో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల కు సంబంధించి పూర్తయిన ఇల్లు పెండింగ్లో ఉన్న ఇళ్ల వివరాలు ఆలస్యం ఎందుకు అవుతుంది అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2004 లో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని అన్నారు. అప్పటిలోనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ అర్హులైన నిరుపేదలకు అందించాలని ఇందిరమ్మ త్వరగా పూర్తిచేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సకాలంలో టోకెన్లు జారీ చేసి ఇల్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడంలో బిల్లుల జాప్యం జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు.



గృహ నిర్మాణాల జాప్యంపైకరకగూడెం ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించిన ఇల్లు నిర్మాణం లో జాప్యం జరిగిన నేపద్యం లో ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక జీరో దందా అని కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




# భద్రాద్రి రామయ్యకు రూ.1.56 కోట్ల హుండీ ఆదాయం

- నెల వ్యవధిలోనే రూ.కోటి మార్కు దాటిన హుండీ ఆదాయం



**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి రూ.1,56,91,971 కోట్ల ండీ ఆదాయం సమకూరింది. బుధవారం రామాలయంలోని చిత్రకూట మండపంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆద్వర్యంలో ఆలయంలోని ండీలను తెరిచి లెక్కింపు నిర్వహించారు. ఈ సమయంలో రూ.1,56,91,971 నగదు 0.071 గ్రాముల బంగారం, ఒక కేజీ 280 గ్రాముల వెండి ండీల ద్వారా లభించాయి. అలాగే 196 మలేషియా రింగిట్స్, 100 యుఏఈ దీరామ్స్, 80 ఇంగ్లాండ్ పౌండ్స్, 50 ఆస్ట్రేలియా డాలర్లు, 34 యుఎస్ డాలర్లు, 50 సౌదీ రియాన్స్ విదేశీ కరెన్సీ ండీల్లో లభించింది. ండీ ఆదాయం లెక్కింపు అనంతరం నగదును బ్యాంకు అధికారులకు అందజేశారు. ండీలను చివరగా మార్చి 9న లెక్కింపు నిర్వహించగా మళ్లీ 36 రోజుల అనంతరం బుధవారం లెక్కింపు నిర్వహించారు. కాగా మార్చి నెలలో శ్రీరామనవమి, సెలవుదినాలు ఎక్కువగా ఉండటంతో ండీ ఆదాయం అధికంగా లభించింది. మార్చి 9న లెక్కించిన ండీ ద్వారా రూ.1,05,94,090 లభించగా ఈసారి 5,097,881 ఆదాయం అదనంగా లభించింది.

# పకృతి వైపరీత్యాలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన

**- విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించిన ఎన్‌డిఆర్‌ఎఫ్‌ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని



లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కె రేగుబల్లి 1 గిరిజన బాలికల వసతి గృహంలో ఎన్డిఆర్‌ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో పకృతి వైపరీత్యాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధంగా ఎవరికి వారు వాటి నుంచి కాపాడుకోవాలి అనే అంశంపై పాఠశాల నందు ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ టీం ద్వారా డెమో కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు మరియు ఆక్సిడెంట్లు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదాల్లో కాలు చేతులు విరిగినప్పుడు కట్లు కట్టే విధానం ప్రథమ చికిత్స చేయవలసిన మెలుకువలు పాము కాటు నీళ్లలో జరిగే నీటి ప్రమాదాల నుండి ఏ విధంగా కాపాడుకోవాలి వరదలు సంభవించినప్పుడు వరదల నుండి ఏ విధంగా కాపాడుకోవాలి గుండెనొప్పి వచ్చినప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలు నివారించాలి అనే అంశంపై డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎం పి డి ఓ వివేక్ రామ్ ఏ ఓ నవీన్ కుమార్ సి ఐ వెంకటప్పయ్య వెంకటప్పయ్య ఎం పి ఓ వీరారెడ్డి ఆర్ ఎస్ ఐ మురళీ గిర్ధవర్లు కల్లూరి వెంకటేశ్వరరావు గజ్జల నరసింహారావు జి పి ఓ లు ల బోడ వెంకటేశ్వర్లు మరియు రోశయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్.చందు నాయక్**



**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్ 15(ప్రభాతవార్త):** ఖమ్మం జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్.చందు నాయక్ అన్నారు.బుధవారం ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు శ్రీ పరికిపండ్ల నరహరి, ఐ.ఏ.ఎస్. ఆదేశాల మేరకు ఆలయ ఫౌండేషన్,ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్(ఖమ్మం కేర్ సపోర్ట్ సెంటర్) సంయుక్త ఆధ్వర్యంలో, స్థానిక కేర్ సపోర్ట్ సెంటర్ కార్యాలయంలో 13 హెచ్.ఐ.వి బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ లెప్రసీ) డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి వైరస్‌తో జీవిస్తున్న వారికి పౌష్టికాహారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, వైరస్ అదుపులో ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఏ ఆర్ టి సెంటర్ ద్వారా లభించే మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. నాకో, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఖమ్మం జిల్లాను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. విద్యకు భరోసా: హెచ్.ఐ.వి బాధిత చిన్నారులు చదువు విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు, చిన్నారుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించే విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.శ్రీ టి వెంకేశ్వర్లు స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ లెప్ర సొసైటీ మాట్లాడుతూ. హెచ్ ఐ వి తో జీవిస్తు గవర్నమెంట్ ఏ ఆర్ టి సెంటర్ లో మందులు తీసుకుంటున్న వారిని క్రమం తప్పకుండా మందులు వాడించాలని,తద్వారా వైరల్ లోడ్ తగ్గి సంపూర్ణ ఆరోగ్యముతో వుంటూ, జీవిత కాలము కూడా పెరగడానికి అవకాశము ఉంటుందని చెప్పారు. అలాగే ఫాలో అప్ చేసిన రిపోర్ట్స్ అన్ని వివరాలను సోచ్ మొబైల్ అప్ ద్వారా ఎంట్రీ చేయాలని చెప్పారు. అప్పా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ శంకర్ మాట్లాడుతూ, తమ సంస్థ గత 20 ఏళ్లుగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణకు అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. బాధితులకు చికిత్స, మందుల వాడకంపై అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా వైరల్ లోడ్ పరీక్షలు చేయిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా తల్లి నుండి బిడ్డకు వైరస్ సోకకుండా అనేక నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ సత్య కుమార్, హైదరాబాద్ లెప్రా సంస్థ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ టి. వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు బాధిత చిన్నారుల కుటుంబ సభ్యులు,సుందర్, నవీన్, రాము కోఆర్డినేటర్స్ , శ్రీ రవికుమార్, గౌస్ భాష ఫైనాన్స్ ఆఫీసర్స్, కమ్యూనిటీ లైసోన్ ఫర్ హెల్త్ , తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

**- హెల్మెట్ మాత్రమే శ్రీరామ రక్ష**

**- సర్పంచ్ కోర్సా అలివేలు**




**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 15:** చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం గ్రామ పంచాయతీ ప్రజలకు భద్రతలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ కోర్సా అలివేలు,ఉప సర్పంచ్ వెన్న అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ మాత్రమే మీ కుటుంబాలకు శ్రీరామరక్ష అని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని గ్రామ ప్రజలకు వాహన చోదకులకు తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు బైకులు ఇవ్వకూడదని వారు అతివేగంగా వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకుంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సునీల్. బాలాజీ. మంగమ్మ. హెల్త్ డిపార్ట్మెంట్ రాజేశ్వరి ప్రశాంతి.పంచాయతీ కార్యదర్శి.నవలం శాంతి. గ్రామ పెద్దలు,మహిళలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తాం

**- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త పరీక్షా కేంద్రంను సందర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త పరీక్షా కేంద్రం, పుట్టుకతో వచ్చే రక్తహీనత తలసేమియా సికిల్సెల్ ఎనిమియా చికిత్స మరియు నిర్ధారణ కేంద్రమును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించినారు. ఈ సందర్భంగా సికిల్సెల్ ఎనిమియాతో బాధపడుతున్న పిల్లలకు దుస్తులు, పండ్లు అందజేసినారు. తదుపరి వారికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో వారి సంక్షేమం మరియు వెనుకబడిన గ్రామాలలో వైద్య సదుపాయాలు అభివృద్ధి పరుచుటకు కార్యక్రమం చేపట్టిందని, అందులో భాగంగా 25 సెంట్లు భూమిని పాల్వంచ మండలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. అట్టి భూమిలో డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్, జీవనధార మెడికల్ హాల్, క్యాన్సర్ డిటెక్షన్ ప్యాప్స్మియర్ ద్వారా చేపడతారని, వీటిని బటిడిఎ భద్రాచలం ద్వారా వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, డాక్టర్ ఏఎస్ఆర్ చంద్రప్రసాద్ జి.రాజారెడ్డి, లయన్ ఎ. జగదీష్ డాక్టర్ వై. సూర్యనారాయణ, లయన్ పి. దేశప్ప, వి.కామేశ్వరరావు, ఎస్ఎస్వి రామారావు, గోళ్ళ భూపతిరావు, డాక్టర్ ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, లయన్ యం. సిద్ధారెడ్డి, ఐటిసి కాంట్రాక్టర్ రమేష్, హరిశ్చంద్ర నాయక్, బి, వెంకటరెడ్డి, టి.సిద్దులు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ పక్షవాడ కార్యక్రమంలో శ్రీమంతాలు




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద నల్లబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కె లక్ష్మీ పురం అంగనవాడి కేంద్రం వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం సారక్క ఉప సర్పంచ్ తెల్లం రమేష్ పలువురు గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**- దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య**




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత మనందరి బాధ్యత అని దుమ్ముగూడెం సి ఐ టి.వెంకటప్పయ్య అన్నారురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నరసాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం గ్రామంలో బుధవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కనక రత్నం అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ పూజ రత్న కుమారి తో పాటు దుమ్ముగూడెం సి ఐ వెంకటప్పయ్య అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని బాలలు రోడ్డు భద్రత ఏ విధంగా తీసుకోవాలి ఇంటి వద్ద తల్లిదండ్రులను ఎలా సంసిద్ధులు చేయాలి అనే విషయాలపై సుదీర్ఘంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారుతొలుత ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారువిద్యార్థులు ఇంటి నుండి బడికి వచ్చే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు రహదారి భద్రత నియమాలను వివరించారు కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు వకృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం జరిగింది.

# వేతన ఒప్పందం జాప్యంపై తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కు వినతి



**సారపాక,ప్రభాతవార్త:** 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యం, పత్రములోని ఆందోళనకర పరిస్థితులను యాజమాన్యం నిరక్ష్య ధోరణిని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్ పమేలా సత్పతి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు జోక్యం చేసుకొని కార్మికులకు ఆమోదయోగ్యమైన వేతన ఒప్పందాన్ని పూర్తి చేయాలని కోరిన ఐ ఎన్ టి యు సి మిత్ర పక్షాలు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలోని సమస్యలను గాలికొదిలేసి, ఇప్పుడు 14వ వేతన ఒప్పంద వేళ టిఎన్టియుసి నాయకత్వం మళ్ళీ అబద్ధపు ప్రచారాలతో మన ముందుకు వస్తోంది ఎన్నికల్లో గెలవడానికి 22 వేలు సాధిస్తామని ప్రగల్భాలు పలికి, తీరా సమయం వచ్చేసరికి కేవలం 9 వేలు అని చెప్పడం వారి చేతగానితనానికి నిదర్శనం అని వివరించారు.ఇప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం లేదని, నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారనిఇంత జరుగుతున్నా యాజమాన్యం కళ్ళు మూసుకుని కూర్చోవడమే కాకుండా, వీరికి వత్తాసు పలుకుతూ 18 నెలల క్రితం టి ఎన్ టి యు సీ నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ, కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచుతోందని ఆరోపించారు. కాంట్రాక్ట్ సోదరులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చి యుద్ధానికి సిద్ధమయ్యారు.రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ని కలిసి, యాజమాన్యం, గుర్తింపు సంఘం నాయకుల కుమ్మక్కు రాజకీయాలను బట్టబయలు చేస్తూ ఫిర్యాదు చేశాం అని తెలిపారు. కార్మికులందరికీ తక్షణమే న్యాయం చేయాలని అన్నారు. దీని గురించి స్పందించిన వారు త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికులందరికీన్యాయం జరిగే వరకు ఐ ఎన్ టి యు సి పోరాటం ఆగదుఅని మోసపూరిత నాయకులను తరిమి కొట్టి మన హక్కులను సాధించుకునేందుకు కార్మికులు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: కమిషనర్ సుజాత



పాల్వంచ టౌన్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:
క్రీడాకారులు క్రమశిక్షణతో కఠినంగా శిక్షణ పొందితే రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించగలరని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత పేర్కొన్నారు.ఇటీవల హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్వంచ శ్రీనివాస కాలనీ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో అథ్లెటిక్స్ కోచ్ పి.నాగేంద్ర ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు మొత్తం 14 పతకాలు సాధించిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ సుజాత మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను అభినందించారు.భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా,రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి విజేతలకు మెడల్స్ బహూకరించి అభినందించారు.ఈ గ్రౌండ్లో ముఖ్యంగా బాలికలు ఎక్కువగా అథ్లెటిక్స్ శిక్షణ పొందడం ఆనందదాయకమని పేర్కొంటూ,అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవ్ రావు మాట్లాడుతూ,ఈ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో నిరంతరం అథ్లెటిక్స్ శిక్షణ కొనసాగుతుందని,ముఖ్యంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఎక్కువ పతకాలు సాధించడం ప్రశంసనీయమని అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనగల అనంత రాములు,ఈవెంట్ మేనేజర్ రమేష్‌లు అథ్లెటిక్స్ కోచ్ పి.నాగేంద్రను సన్మానించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కె.మహిధర్,డిగ్రీ కాలేజ్ పీడీ శ్వేత,చావా రవి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఉగాది విషు సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు

## - అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
కేరళ రాష్ట్రంలో ఉగాదిగా జరుపుకొనే విషు పర్వదినం సందర్భంగా పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం చేశారు. బుధవారం దేవాలయం పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని పూజల్లో పాల్గొన్న దేవస్థానం కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, కాల్వ భాస్కరరావు, బేతంశెట్టి వెంకట్, మారుతి నాగేశ్వరరావు, మారెడ్డి రామారావు, రామాచారి, రాజశేఖర్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# సాత్వికను సన్మానించిన 58వ డివిజన్ ప్రజలు



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
ఇంటర్ బోర్డు విడుదల చేసిన 2026 ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గురుకుల కళాశాలలో బైపీసి లో 991మార్కులు సాధించి 58వ డివిజన్ లోని హనుమాన్ బస్తీ కి రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకొచ్చిన సాత్విక ను హనుమాన్ బస్తి లోని కమ్యూనిటీ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాత్విక కృషిని తల్లిదండ్రులైన ఈ. సంతోష్ బాబు, రేణుక ల ప్రోత్సాహం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్, మాజీ కౌన్సిలర్ లు అంబుల వేణు , వాస భారతి, బస్తీ పెద్దలు ఎండ సీతారాములు, పద్మ, రాజన్న , ఉపాధ్యాయుడు.అమ్మ మహేష్ ,చింతల కనకయ్య, నగేష్, గట్టు వేణు, మహమ్మద్ నదీమ్ ,మొహమ్మద్ అజీమ్ పాషా, వెంకట్, స్థానికులు యువకులు పాల్గొన్నారు.

# తొలిదశ మలిదశ ఉద్యమకారులంతా హైదరాబాద్‌కు తరలిరండి



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
బుధవారం నాడు 1969 ప్రత్యేక ఉద్యమకారుల సంఘం (రిజిస్టర్ నెంబర్ 187 / 23) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కే జీ ఎస్ మ్యాథ్యూస్ అధ్యక్షతన కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 18 నాడు హైదరాబాద్ తార్నాక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న హాజరు ఉద్యమకారులంతా హాజరుకావాలని పిలుపు. 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న తొలి,దశ మలిదశ ఉద్యమకారులు ఈ సదస్సుకు హాజరుకావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఉద్యమకారులందరూ హాజరుకావాలని కే జీ ఎస్ మాథ్యూస్ పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక అత్యవసర సమావేశంలో కామేశ్వరరావు, రాజయ్య, కొమరయ్య, వీరస్వామి, సీతారాం, మంగపతి, గౌస్, పురుషోత్తం, మాతి నాగేశ్వరరావు, కృష్ణార్జునరావ్ ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం



కొత్తగూడెం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డి.ఆర్.డి.ఏ) యం. విద్యాచందన హాజరయ్యారు.డీఆర్డీఏ సెర్ప్ ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఆర్.డి.ఓ ఎం. విద్యాచందన పాల్గొని మాట్లాడుతూ... ప్రతి మండలంలో వీఓఏలు, గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించేలా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా పీఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల కింద వ్యాపారులకు సబ్సిడీ ఆధారిత ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల స్థాయిలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేసి, గ్రామీణ వ్యాపారులకు ప్రభుత్వ పథకాల లాభాలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏ డి.ఆర్.డి.ఓ సెర్ప్ నీలేష్ , జీఎం డైస్ మధుసూదన్ రెడ్డి , ఈడీసి మేనేజర్ వసంత , డీపీఎం లు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, సీసీలు, మండల అకౌంటెంట్లు మరియు నాన్‌ఫార్మ్ సీఆర్పీలు పాల్గొన్నారు.




# జావేద్ మృతికి నయీమ్ ఖురేషి, సాబీర్ పాషాలు సంతాపం



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
ఖమ్మం నగర కాంగ్రెస్ నేత మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతి విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, నిరంతరం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

## - ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీవో వెంకటరమణ

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



కొత్తగూడెంలో రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్టీవో వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. ప్రకాశం స్టేడియం నుండి ఓల్డ్ డిపో వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీస్ శాఖ, సిక్స్త్ బెటాలియన్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో వెంకటరమణ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఏప్రిల్ 13 నుంచి 18 వరకు "అరైవ్ అలైవ్" రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బైక్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయకూడదని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. అలాగే, కార్ డ్రైవింగ్ చేసే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ఆటోలలో అధిక లోడ్‌తో ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ఈ నెల 18 వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఎంవిఐ మనోహర్, సీఐ కరుణాకర్ ,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్,6వ బెటాలియన్ డీఎస్పీ శంకర్ నాయక్, శ్రీనివాసరెడ్డి ఆర్ ఎస్ఐ సురేష్ ప్రవీణ్ కుమార్ , గోపాల్ పాపన్న, రాంబాబు, యుగంధర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన డా.కోట రాంబాబు

**మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాం రెడ్డి ఎంపీ లార్డ్స్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షలతో మాటూరు గ్రామంలో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్లకు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటా రాంబాబు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని డా. కోట రాంబాబు.. అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మట్టి రోడ్లు అన్నీ సీసీ రోడ్లను చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంలో



ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, మాజీ ఎంపీపీ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు, మేడిశెట్టి ఎర్ర నాగేశ్వరావు, రాయబారపు పుల్లయ్య, కాశీ కోటేశ్వరరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్, గ్రామ వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## మధిర ట్యాంక్ బండ్‌పై రోడ్డు మరమ్మతులు

**- పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్**

**మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

మధిర పట్టణంలోని పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై రోడ్డు మరమ్మత్తులను మున్సిపల్ మున్సిపల్ సిబ్బంది బుధవారం చేపట్టారు. ఇటీవల కాలంలో ట్యాంకుబండ్ పై ఉన్న పాదాచార్యుల మార్గంలో చిన్న పిల్లలు ఆడుకునే ప్రదేశాల్లో మరమ్మత్తులు చేపట్టిన క్రమంలోనే రోడ్డు కు బుధవారం అవసరమైన మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పదో వార్డు కౌన్సిలర్ బోడేపూడి రేవతి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పనిచేస్తుందని అన్నారు. మధిర ట్యాంక్ బండపై



పేరుకుపోయిన, పారిశుధ్యం,రోడ్డు మరమ్మతులు,విద్యుత్ దీపాల సమస్యల పట్ల దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరు గ్రామంలో పోలీసుల అరైవ్ అలైవ్ కార్యక్రమం

**మధిర ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మధిర రూరల్ మండలం దెందుకూరు గ్రామంలో పోలీస్ శాఖ నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఖమ్మం డీసీఆర్బి ఏసిపి సైదయ్య పాల్గొన్నారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై దృష్టి సారించిన పోలీస్ శాఖ ప్రత్యేకంగా చేపట్టి అరైవ్ ఆలైవ్ ప్రోగ్రాంలో లో భాగంగా రోడ్ భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించల్సిన నియమ నిబంధనలు గురించి గ్రామ ప్రజలకు, యువత కు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మధిర రూరల్ సిఐ డి.మధు,



మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి ఇతర అధికారులు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, పి హెచ్ సి వైద్యాధికారి పృధ్వి నాయక్ గ్రామ పెద్దలు, ప్రజలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి

**- నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**



నెల్లిపాక బంజర గ్రామీణ పశు వైద్యశాలకు పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో పరిసర ప్రాంతాలలోని గ్రామ పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుపుతూ నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.పూర్తి స్థాయి సిబ్బంది నియమించాలని వారిని కోరారు.ఇట్టి విషయంపై జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారని తెలిపారు.

## రోడ్డు భద్రత పై అవగాహన ర్యాలీ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**



అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ లో బుధవారం సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన పై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటపుడు నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని.తప్పని సరిగా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించే వాహనాలు నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్, ఎఎన్ఎం లలిత కుమారి, అంగన్వాడి టీచర్లు సుధ, లత,శైలజ,పాఠశాల ఉపాధ్యాయులు లలిత,రోజా,సుధాకర్, సురేష్ ,ఆశ కార్యకర్త లు అన్నపూర్ణ,సరస్వతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయి మారుతి ఆస్పత్రి చేయూత..

**- పరీక్ష సామాగ్రి పంపిణీ**

**ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో సాయి మారుతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూరో సర్జన్ డాక్టర్ తన్మయి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు, పెన్లు మరియు ఇతర అవసరమైన పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఖమ్మం జిల్లా ఆర్ఎంపీ సంఘం జిల్లా కన్వీనర్ కొండా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అలాగే బాణాపురం తండా ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తన్మయి



మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యనే భవిష్యత్తుకు బలమైన ఆయుధమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుపై జాగ్రత్తగా ప్రయాణించండి..

**- భద్రాచలం ఆర్టీవో వెంకట పుల్లయ్య, మణుగూరు సీఐ పాటి నాగబాబు**

**- మణుగూరులో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన**





**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**

ప్రతి ఒక్కరూ రోడ్డుపైజాగ్రత్తగా ప్రయాణించాలని, ముఖ్యం గా వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని భద్రాచలం ఆర్టీవో వెంకట పుల్లయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు జడ్పీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ లో నిర్వహించిన అరైవ్ అండ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. అందురూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెంట్లు ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చుఅని అన్నారు. అనంతరం మణుగూరు సిఐ పాటి నాగబాబు మాట్లాడుతూ సహజంగా జరిగే



మరణాలు కంటే రోడ్డు ప్రమాదాలు వల్లే వాహనదారులు మృత్యవాత పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాల పట్ల గురికాకుండా ,రోడ్డు భద్రత పట్ల ,సెల్ నిషేధం పట్ల ఉపాధ్యాయులు పిల్లలకు సూచించాలని అన్నారు. మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల నిరక్ష్య ధోరణి వీ డాలని అన్నారు.రోడ్డు భద్రత పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు నాకెందుకులే అని నిరక్ష్యం వీడి పోలీస్ సూచనలు పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో రోడ్ భద్రతపై అవగాహనా సదస్సు

### - పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ...



**లక్ష్మీ మ్రదేవిపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, పాఠశాల స్థాయిలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా చిన్నారుల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత మన బాధ్యత అని నినదించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి అదినారాయణ, సి.ఐ ఆర్.వెంకటేశ్వర్లు, ఎమ్.ఈ.ఓ కృష్ణయ్య, ఎస్.ఐ రదుణా రెడ్డి పాల్గొన్నారు. రోడ్డు భద్రత అవగాహన ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి అతిదుల చేతులు మీదుగా విజేతలైన ఎస్.నవనీత శ్రీ (9వ తరగతి), ఎ.అమితా వాత్సల్య (9వ తరగతి), ఎస్. సహస్ర (9వ తరగతి), ఎ.శ్రీకర్ (3వ తరగతి) బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ... హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగం, మద్యం సేవించి వాహనం నడపడం చల్ల ప్రమాదాలు, వేగ పరిమితుల ప్రాముఖ్యత, మొబైల్ ఫోన్ ఉపయోగం వల్ల ప్రమాదాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు పాద పూజ





**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ముందు కొత్తగూడెం కార్పొరేషన్ లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులను అంబేద్కర్ జయంతి సందర్భంగా పారిశుద్ధ కార్మికులని పాద పూజ చేసారు. శాలువ తో సత్కరించి మిఠాయిలు ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రయగ లో జరిగిన కుంభ మేళ లో 60 కోట్ల కి పైగా భక్తులు పాల్గొన్నారు... అయిన ఎక్కడ అంటు వ్యాధులు ప్రబలకుండా కార్మికులు పని చేశారు... వారిని ప్రధాని నరేంద్ర మోడీ పాద పూజ చేసి ఘనంగ సన్మానం చేశారు. అదే స్ఫూర్తి తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పారిశుద్ధ కార్మికులను అంబేద్కర్ జయంతి సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల పాద పూజ చేసుకొని దుశ్శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచి గౌరవించటం జరిగింది కరోనా సమయం లో కూడా పరిశుద్ధ కార్మికుల సేవలు గొప్పవి అని అన్నారు. వారిని సన్మానించుకునే అవకాశం రావటం మన అదృష్టం అని అన్నారు కొత్తగూడెం కార్పొరేషన్ లో పని చేస్తున్న 150 మందికి పైగా కార్మికులని ఘనంగ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు జీవీకే మనోహర్ రావు, జాటోత్ వెంకన్న, బలగం శ్రీధర్, నరేంద్రబాబు కుమార్, బండి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## "రహదారుల భద్రత మన అందరి బాధ్యత"

### - చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలి...

### - టూ టౌన్ సిఐ ప్రతాప్





**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" కార్యక్రమం కింద బుధవారం టూ టౌన్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## మనమంతా ఒక్కటే అని చాటి చెప్పిన వర్క్ షాప్ ఉద్యోగులు...

### - ఏరియా వర్క్ షాప్‌లో ఘనంగా ఈద్ మిలాప్...



**రుద్రంపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో బుధవారం ఈద్ మిలాప్ కార్యక్రమం వర్క్ షాప్, హెచ్.ఓ.డి, జె క్రిస్టఫర్ నేతృతంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా అధ్యక్షతన వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎం.నరసింహారావు, ఎస్ఓటుజి.ఎం, జీవి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ ఎం) సూర్యనారాయణ రాజు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జై గట్టయ్య, డీ.జీ.ఎం పర్సనల్ జీ.వి మోహన్ రావు, ఇక్రా మోడ్రన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, విశిష్ట అతిథి అబ్దుల్ రెహమాన్ (గుంటూరు) వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం.మధు కృష్ణ, బి ఎం ఎస్, ఎస్. రామచంద్రరావు, పాల్గొన్నారు. పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని రంజాన్ మాసంలోనే రంజాన్ కు మరో పేరు ఈదుల్ ఫితర్ అని పిలవడం జరుగుతుంది, ఈ నెల మాసంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు ఉపవాసాలు ఉంటూ, ఫిత్రా, జకాత్, పేదవారికి దానధర్మాలు చేయడం జరుగుతూ ఉంటుంది, క్రమశిక్షణ దాతృతం, ధార్మిక చింతనలే ఈ రంజాన్ యొక్క ప్రత్యేకత, సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడేనని, మనుషుల మధ్య విభేదాలు మనమే సృష్టించుకున్నవేనని దేవుడు అందరికీ గాలి, నీరు, ఆహారం సమానంగా ఇస్తున్నాడని, కానీ మనుషులు మాత్రం మతాల పేరుతో విభేదాలు సృష్టించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, యు.రమేష్ బాబు, రోషన్, యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కేనెడీ, నాయకులు మెంగని అశోక్, జయరాజ్, ముస్లిం సోదరులు ఖాజా పాషా, అలీ బేగ్, ఆధార్, గౌస్ మమ్మద్, అస్గర్ అలీ, ఎస్.కె రియాజ్, ముజాహిద్, రహీం, కరీం, అల్తాఫ్, శ్రీకాంత్ శర్మ, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## శ్రీనివాసగిరి గుట్టపైకి రోడ్డు నిర్మాణానికి ప్రజాసదస్సు..

### - ఏకగ్రీవ తీర్మానం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి గుట్టపైకి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం 8వ డివిజన్‌లో ప్రజాసదస్సు నిర్వహించారు.భక్తులు గుట్టపైకి వెళ్లే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి 8వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సిరివరపు లలిత కుమారి అధ్యక్షత వహించారు.సమావేశంలో జమ్ముల సీతారామ రెడ్డి,కాంపెల్లి కనకేష్,మార్కపూడి హైమవతి, కాకాటి దుర్గాభవాని,కందుకూరి రామకృష్ణ,చల్లగుండ్ల వీరభద్రం, పులి సత్యనారాయణ, దూళిపాల కుమారస్వామి, తుమ్మలపూడి సత్యనారాయణ, కందుకూరి శేషయ్య, కిలారి శివయ్య, కూసు రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీనివాస కాలనీ, బంజారా కాలనీ, కుంటినాగుల గూడెం, అయ్యప్ప నగర్ ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు.సమావేశంలో జమ్ముల సీతారామ రెడ్డి ఆఫ్ ఆర్ఏ2006 చట్టంలోని సెక్షన్ 3(2)(1) ప్రకారం ప్రజా అవసరాల దృష్ట్యా ఫారెస్ట్ భూమిని మార్పిడి చేసి గుట్టపైకి రోడ్డు మార్గం కల్పించాలని తీర్మానం ప్రవేశపెట్టారు.దీనికి కాంపెల్లి కనకేష్,చల్లగుండ్ల వీరభద్రం తదితరులు మద్దతు తెలిపారు.అనంతరం ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.గుట్టపైకి రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించేందుకు అటవీశాఖ అధికారులు సహకరించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.భక్తుల సమస్య పరిష్కారానికి అన్ని వర్గాలు ఏకమై ముందుకు రావడం అభినందనీయమని కార్పొరేటర్ సిరివరపు లలిత కుమారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై రోడ్డు నిర్మాణంపై తమ మద్దతు ప్రకటించారు.

## ట్రాన్స్ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

***పాల్వంచ టౌన్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:*** ట్రాన్స్ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు,హెల్మెట్ వినియోగం,సీట్ బెల్ట్ ధరించడం, పాదచారుల భద్రత వంటి ముఖ్య అంశాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామకృష్ణ మాట్లాడుతూ,రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ పీడీ బాల సుబ్రహ్మణ్యం,ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలు,ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీ వర్కర్ కల్తీ రామకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# విలేకరులు సమాజం పట్ల బాధ్యతతో పనిచేయాలి...

**- టెక్నాలజీని అందిపుచ్చుకొని వృత్తిలో రాణించాలి...**

**- వార్త ఈ డి గౌరవ సంఘీ**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త ఏప్రిల్ 15:**



ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని ప్రజా సమస్యల ఎజెండే ప్రధాన లక్ష్యంగా సమాజం పట్ల బాధ్యతతో వార్తలు సేకరించడంలో విలేకరులు ముందు వరుసలో నిలబడాలని వార్త దినపత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ సంఘీ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్లో జరిగిన ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు చెందిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ పత్రికలో లేని స్వేచ్ఛ వార్తాపత్రికలో విలేకరులకు ఉందని,గత 30 సంవత్సరాల నుండి వార్త పత్రిక ప్రజలలో చెరగని ముద్ర వేసిందన్నారు. రానున్న 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని విలేకరులు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు తమకు తాము నైపుణ్యతను పెంచుకుంటూ వార్తల సేకరణలో అగ్రగామిగా ఉండాలన్నారు. విలేకరులు సోషల్ మీడియాను వేదికగా మలుచుకోవాలన్నారు. వార్త దినపత్రికకు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా సొంత భవనాలు,సొంత మిషిన్లు ఉన్నాయని,స్వేచ్ఛ వాతావరణంలో విలేకరులు పని చేయాలన్నారు. విలేకరులకు సంస్థ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం వార్త దినపత్రిక ఎడిటర్ సాయిబాబా మాట్లాడుతూ వార్తా సేకరణలో క్షేత్రస్థాయిలో కి వెళ్లినప్పుడే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోగలుగుతారని తెలిపారు. వార్త దినపత్రిక ఏ రాజకీయ పార్టీకి, ఇతర సంస్థలకు కొమ్ము కాయదని అన్నారు.ఈ సమావేశంలో పత్రిక నెట్ వర్క్ ఇంచార్జ్ మురళి, రీజనల్ మేనేజర్ జే వెంకటరత్నం, పల్లి జిల్లాల బ్యూరో ఇన్చార్జీలు, పలువురు స్టాఫ్ రిపోర్టర్లు, పలువురు ఆర్సి ఇన్చార్జీలు విలేకరులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డులో గల వార్త యూనిట్ కార్యాలయాన్ని ఈడి గౌరవ సంగి సందర్శించారు ఆయనతోపాటు ఎడిటర్, నెట్ వర్క్ ఇన్చార్జి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాత్రికేయులు పాల్గొన్నారు.




## సిబిఎస్ఈ టెన్త్ ఫలితాల్లో "హార్వెస్ట్"కి అగ్రస్థానం

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ బోర్డు) దేశవ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థినీ విద్యార్థులు తిరుగులేని విజయాలు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని హార్వెస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ హర్షం వ్యక్తం చేశారు. 202526 విద్యాసంవత్సరానికి గాను సి.బి.ఎస్.ఇ బోర్డు వారు నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో తమ పాఠశాల నుండి 261 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవగా, బుధవారం విడుదల చేసిన మొదటి విడత ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థి పప్పుల జెదిత్య జోష్ సార్థక్ 490/500 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. రుద్రభట్ల లక్ష్మి శార్వాణి 488/500, వంగల కేతన్ 487/500. గుండమల్ల శ్రీ వసిస్ట్ 487/500, నర్ర మోక్షశ్రీ 485/506, పాతర్లపాటి ప్రణీత 484/500, పాకనాటి కృష్ణమనోహర్ 484/500, పిన్ని తపస్వి 483/500, అవారి విశ్వతేజ్ 483/500, మట్టవర్తి అమిత కృప 481/500, దోరడ్ల కళ్యాణి 480/500, కంబంపాటి దీత్య 480/500 సాధించడం హర్షనీయమన్నారు.తమ విద్యార్థినీ, విద్యార్థులు తెలుగులో 11 మంది 100/100, 129 మందికి 90 శాతం మార్కులు, ఇంగ్లీషులో 5గురు 100/100, 166 మందికి 90 శాతం మార్కులు, గణితంలో ఇద్దరికి 100/100, 56 మందికి 90 శాతం మార్కులు సైన్స్ లో ఇద్దరికి 98,100, 60ముందికి 90 శాతం మార్కులు, సోషల్ లో 4గురికి 98/10076 మందికి 90 శాతం మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. తమ విద్యార్థులు 470 మార్కులకు పైగా 34 మంది, 450 మార్కులకు పైగా 74 మంది సాధించడం జరిగిందన్నారు.బుధవారం పాఠశాల ఆవరణలో ఖిహార్వెస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**- శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య హర్షం**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



సీబీఎస్సీ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల టాప్ మార్కులతో విజయకేతనం ఎగురవేసింది . 500 మార్కులకు గాను అత్యధికంగా చింతల హృదయా దేవి 486 వంకాయల రాహుల్ తనుష్ 486 మార్కులు సాధించారు. సోహన్ గణేష్ కు 484 మార్కులు, పవిత్ర 482 మార్కులు, అభిచరణ్ , శ్రీరామ్ మందెపూడి , నిక్షి తరెడ్డి 481 మార్కులు సాధించారు.పరీక్ష రాసిన విద్యార్థులలో 50 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించి, పాఠశాల విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించారు . ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరము శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. శ్రీ చైతన్య సీ.బీ.ఎస్.ఈ ఇంటిగ్రేటెడ్ కరికులంతో విద్యార్థులకు సి బ్యాచ్, ఎస్ బ్యాచ్ ప్రోగ్రాంలతో పాటు విద్యాబోధన కొనసాగిస్తూ జాతీయ పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించేందుకు అహర్నిశలు కృషిచేసిన ఉపాధ్యాయులను వారు అభినందించారు తమ విద్యాసంస్థలు విద్యనభ్యసించే విద్యార్థులకు కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం. చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు , ప్రిన్సిపల్ నాగప్రవీణ, టీ ఎల్ యన్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్ ఖాజా మొయినుద్దీన్, సి ఇంచార్జీ రాజు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## జావేద్ మృతి పట్ల టిజేఎఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర సంతాపం



ఖమ్మం ఏప్రిల్ 15, ప్రభాతవార్త: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల టియుడబ్ల్యు జె (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదంలో మహ్మద్ జావేద్ మృతి ఘటన కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని, ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత, సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ కొనియాడారు.ఈ సందర్భంగా జావేద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. వారి కుటుంబానికి మనోధర్యం కలగాలని,జావేద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

## జావిద్ మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిగ్బ్రాంతి

**- కాంగ్రెస్ పార్టీకి జావిద్ అందించిన సేవలు మరువలేనివి**

**- జావిద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**ఖమ్మం ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ సీనియర్ నేత, ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలపాటు పార్టీ కష్టకాలంలో ముందుండి జావిద్ సేవలు అందించారని గుర్తు చేశారు. ఖమ్మం నగర కార్పొరేషన్ మాజీ అధ్యక్షునిగా, ప్రస్తుతం పిసిసి కార్యవర్గ సభ్యునిగా, రాజీవ్ గాంధీ పంచాయతీ అభియాన్ కమిటీలో కీలక నేతగా, సేవాదళ్ రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. మహమ్మద్ జావిద్ కుటుంబానికి యావత్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. జావిద్ కుటుంబానికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జావిద్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విచారం..**

కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావిద్ మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలపాటు పార్టీ కష్టకాలంలో ముందుండి జావిద్ సేవలు అందించారని గుర్తు చేశారు. ఖమ్మం నగర కార్పొరేషన్ మాజీ అధ్యక్షునిగా, ప్రస్తుతం పిసిసి కార్యవర్గ సభ్యునిగా, రాజీవ్ గాంధీ పంచాయతీ అభియాన్ కమిటీలో కీలక నేతగా, సేవాదళ్ రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. మహమ్మద్ జావిద్ కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. జావిద్ కుటుంబానికి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## జావేద్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయు) తీవ్ర విచారం


**- స్నేహశీలి, ఆత్మీయ నేస్తం జావేద్: కే. రామనారాయణ**

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త:**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జావేద్ స్నేహశీలి అని, ఆత్మీయ నేస్తమని, అందరితో కలసి మెలసి ఉండేవారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. జావిద్ మరణం తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి రాజకీయ భవిష్యత్తు కలిగిన నాయకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, మహేందర్, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఖమ్మం సిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి, నాయకులు మొయినుద్దీన్, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు తదితరులు జావేద్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## విద్యార్థిని సత్కరించిన మండల అధ్యక్షుడు గోడిశాల

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:** మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన విద్యార్థిని గుండు పవిత్ర ఇంటర్మీడియట్‌లో 989/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బుధవారం పవిత్ర తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పవిత్ర తల్లిదండ్రులు గుండు సురేష్, శిరీష హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, గుండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.






## అశ్వాపురంలో ఎమ్మెల్యే పాయం సుడిగాలి పర్యటన

**- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు**

**- అంగన్వాడి బిల్డింగ్ ప్రారంభోత్సవం**

**- గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 15:**



అశ్వాపురం మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదటగా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. లబ్ధిదారులు సంగు సైదమ్మ, వేముల శిరీష, ముమ్మిడి స్వరూప నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గొల్లగూడెం గ్రామంలో సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల అభివృద్ధి, పోషణ, విద్యకు అంగన్‌వాడి కేంద్రాలు ఎంతో కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంక్షేమం కోసం ఆధునిక సదుపాయాలతో అంగన్‌వాడి కేంద్రాలను నిర్మిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని తెలిపారు. కొత్తగా నిర్మించిన ఈ కేంద్రం ద్వారా గ్రామంలోని పిల్లలకు మెరుగైన సేవలు అందనున్నాయని అన్నారు. సీతారాంపురం గ్రామంలో సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం కీలక కేంద్రంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఆధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలదాతలుగా చెన్నం సత్యనారాయణ, ప్రసాద్ రావు భూమిని అందించారు. వారికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, తహశీల్దార్ సూర్య ప్రకాష్, మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా దినోత్సవం

**- పాఠశాల విద్యార్థుల మానవహారం**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 15:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అశ్వాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, అశ్వాపురం అంబేద్కర్ సెంటర్లో రోడ్డు భద్రత దినోత్సవ సందర్భంగా రహదారుల భద్రత నియమాల గురించి తెలియజేయడం కొరకు పాఠశాల నుండి ర్యాలీ, మానవహారం, రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ సదర్ లాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఉంటే వెనక తల్లిదండ్రులు కూర్చుంటున్నారని, ఇది రోడ్డు నియమాలకు వ్యతిరేకమని, మద్యం సేవించి వాహనాలు నడిపి వారి కుటుంబాలకు యజమానులు దూరమవుతున్నారని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు నుంచి నలుగురు ప్రయాణిస్తున్నారని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, ఇలా చేయటం వారి ప్రాణాలకు ముప్పు అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని వారి కుటుంబాలను కాపాడుకోవచ్చని తెలియజేస్తూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అశ్వాపురం ప్రజానీకానికి తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితా వేణి మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు పాఠశాలలకు పిల్లలను తీసుకువచ్చేటప్పుడు హెల్మెట్ ధరించి తీసుకురావాలని, రోడ్లపై పిల్లలు ఆటలాడకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పాఠశాల పిల్లలు వాహనాలు నడపరాదని ,రోడ్డుకు ఎడమ వైపు మాత్రమే నడవాలని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే దాటాలని రహదారి నియమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి


**- సిపిఎం పార్టీ డిమాండ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. బ్రహ్మచారి జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలుకేంద్రాలు అలంకారప్రాయంగావున్నాయన్నారు. అశ్వాపురం మండలం రామచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. గత 15 రోజులుగా సుమారు 50 మంది రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసారని అయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులుగానీ, వ్యవసాయ సొసైటీ అధికారులు గాని ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని రైతులు సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణంలో మార్పులు వస్తున్నాయని అకాల వర్షాలు సంభవిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండలకు తేమశాతం బాగా తగ్గిపోయి, ధాన్యం మరింత పొట్టిపోయి తూకం తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారాని నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని వ్యవసాయ మంత్రి ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడం అత్యంత దురదృష్టకరమని వారు అన్నారు. రైతులతో మాట్లాడిన అనంతరం సిపిఎం నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కి ఫోన్ చేసి రైతులు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని లేదంటే రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి వస్తుందని జెసి కి తెలిపారు. స్పందించిన జెసి రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా వెంటనే ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యక్షంగా పోరాటం నిర్వహిస్తామని సిపిఎం నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, రైతులు పగడాల శ్రీనివాస్ రెడ్డి, ఎం సుధాకర్ రెడ్డి, కె. ఎల్లారెడ్డి, ఎం. సమ్మిరెడ్డి, పాల్గొన్నారు.




## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. మణుగూరు శ్రీవిద్య టెక్నో జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఇంటర్ సెకండియర్ ఫలితల్లో ఈపి పవిత్ర (470/ 467)మార్కులు, వనమాల సాయి స్రుతి (470/ 464) మార్కులు సాధించి ప్రతిభ కనబరచడంతో వారి విజయాన్ని అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ఎస్ గణేష్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్పకు పూజలు

**- మణుగూరులో గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదానం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:** మణుగూరు పట్టణంలో బుధవారం అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేసి ఉత్తరానక్షత్ర జాతకుడైన అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా భారీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి ప్రసాదాన్ని స్వీకరించినట్లు గురు స్వాములు తెలిపారు.



## జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు ఘన వీడ్కోలు

**- ఇల్లందు బార్ అసోసియేషన్ సన్మానం**



**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**
డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్‌కు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, జనరల్ సెక్రటరీ షేక్ మొహమ్మద్ ఖాసిం, కోశాధికారి సపావట్ బన్సిలాల్, న్యాయవాది వేలదండి రామకృష్ణ తదితరులు జడ్జి హృదయపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ మాట్లాడుతూ, డిస్ట్రిక్ట్ ,సెషన్స్ జడ్జిగా పాటిల్ వసంత్ అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. న్యాయనిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన నాయకత్వంలో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది అందరూ ఐక్యంగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. జడ్జి విరమణ సందర్భంగా ఇలాంటి సన్మానం నిర్వహించడం గర్వకారణమని పేర్కొంటూ, ఆయన భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అంగన్వాడీలకు "స్మార్ట్" భరోసా.. పారదర్శక సేవలకు సరికొత్త నాంది

**- ఇల్లందులో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ..**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**
అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండలంలోని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఐసిడీఎస్ భవన్‌లో సీడీపీఓ అరుణ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం అందించడం, మంచి అలవాట్లు పెంపొందించడం వంటి విషయాల్లో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని అన్నారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా సేవల నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క నాయకత్వంలో అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారి బడిబాట పట్టాలంటే అంగన్వాడీ టీచర్ల కృషి అత్యంత అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది సమస్యలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని, త్వరలోనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మిట్టపల్లి సర్పంచ్ గుగులోతు నాగార్జున్, నాయకులు బోళ్ళ సూర్యం, తాటి భిక్షం, ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు

**- మంద కుమార్‌కు దళిత రత్న అవార్డు**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సంవత్సరాలుగా దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త మంద కుమార్‌కు ప్రతిష్ఠాత్మక "దళిత రత్న అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఈ గౌరవం ఆయనకు దక్కింది. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మంద కుమార్, దళితుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, వారిని చైతన్యపరచడంలో ముందంజలో నిలిచినందుకు ఈ అవార్డు ప్రకటించారు. ఈ అవార్డును తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపెల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. అవార్డు లభించడంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి, ఎర్ర రమేష్, కుక్కల రామకృష్ణ, విజయ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ మంద కుమార్‌ను అభినందించారు.

# గిరిజన విద్యార్థుకు వరంగా "ఏకలవ్య"

**- సీబీఎస్ఈ ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత**

**- విద్యాబోధన, క్రమశిక్షణ లక్ష్యంగా ఏకలవ్య పాఠశాల అడుగులు**

**- గిరిజన ప్రాంత ప్రజల హర్షం**

**- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన**

**- ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్**






**ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**
గిరిజన ప్రాంతాల్లో విద్యా వికాసానికి దిశానిర్దేశంగా నిలుస్తున్న "ఏకలవ్య" పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది. బుధవారం విడుదలైన సీబీఎస్ఈ ఫలితాల్లో ఈ పాఠశాల నుంచి 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 55 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించి గిరిజన సమాజంలో ఆనందోత్సాహాలను నింపింది.

**- 100 శాతం ఫలితాలతో సత్తా చాటిన విద్యార్థులు**



ఈ ఏడాది సీబీఎస్ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావడం విశేషం. కొంతమంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇంతటి ఫలితాలు సాధించడం అభినందనీయం.

**- విద్యాబోధనలో నాణ్యత**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడు ఏకలవ్య పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్నారు. ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు, అదనపు తరగతులు, ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల విజయానికి దోహదపడ్డాయి. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

**- గిరిజన ప్రాంత ప్రజల్లో ఆనందం**

పాఠశాల సాధించిన విజయంతో గిరిజన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుతున్నందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సందర్భంగా 100 సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. వారి కృషి, ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆకాంక్షి ంచారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి...

**- వన్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**

**- పాల్గొన్న కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ అన్నారు. అరైవ్ అలైవ్ 2026లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాంగా డీఎస్పీ మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ..."అరైవ్ ఆలైవ్" కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాల్లు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ , ఎస్సై రాకేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి

**అశ్వారావుపేట రూరల్/అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జిల్లాఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డుభద్రతలపై ఎలైవ్ ఎరైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. యువత ట్రాఫిక్ నియమాలు పాటించాలి: జిల్లా ఎస్పీ రోహిత్



రాజ్ ఐపిఎస్ యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ చైర్మన్ శశికళ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు



హెల్మెట్లు పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిఐ నాగరాజు, ఎస్సై యయాతి రాజు, అదనపు ఎసఐ అఖిల, ఎంపీడీవో అప్పారావు, వ్యవసాయ కళాశాల ఎనఎసఎస్ విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట దురదపాడు గ్రామస్తుల ఆందోళన

**ఎస్సై కొట్టాడని పెట్రోల్ బాటిళ్ల తో హల్ చల్**
**తక్షణమే ఎస్సైను సస్పెండ్ చేయాలని డిమాండ్**

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 15 ప్రభాత వార్త**

:దమ్మపేట పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం ఉదయం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దురదపాడు గ్రామస్తులు ఎస్సై అనవసరంగా కొట్టారని దాదాపు రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ ఎదుట దురదపాడు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మంగళవారం సాయంత్రం దమ్మపేట మండలం దురదపాడు గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట సావరం పై స్థానిక పోలీసులు దాడి చేసి ఆరుగురు నిందితులను అదుపులో తీసుకొని మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. ఇంతవరకు అంతా బాగానే నడిచింది. అయితే దురదపాడు గ్రామ రహదారిపై వస్తున్న ఓ ఇద్దరు వాహనదారులు జుంజనూరి చిన్న మల్లయ్య, లంక హనుమంతరావు అనే ఇద్దరు వ్యక్తులను ఆపి వారిపై దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వారిపై విచక్షణారహితంగా దాడి చేసినట్టు ఆరోపిస్తూ బుధవారం ఉదయం 9 గంటల సమయంలో దురదపాడు గ్రామానికి చెందిన 30 మంది గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్ కు



చేరుకున్నారు. అకారణంగా తమ వారిపై దాడి చేశారని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ అవరణ లోనే స్టేషన్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. స్టేషన్ ఎస్ఐ ఆ సమయంలో స్టేషన్ లో అందుబాటులో లేకపోవటంతో ఎస్ఐ వచ్చేవరకు సమయమనం పాటించాలని స్టేషన్ సిబ్బంది కోరారు. ఈ క్రమంలో స్టేషన్ సిబ్బందితో చోటుచేసుకున్న వాగ్వాదం ముదరటంతో బాదితులు పోలీస్ స్టేషన్ ఎదురుగానున్న మందలపల్లి దమ్మపేట ప్రధాన రహదారిపై బైఠాయించటంతో పోలీస్ స్టేషన్ ఎదుట వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు వెంటనే ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పెట్రోల్ బాటిళ్ళు పట్టుకొని ఇంటి మీద పోసుకోవడానికి ప్రయత్నించడంతో అక్కడున్న పోలీస్ సిబ్బంది నిరసన కారుల వద్ద నుంచి పెట్రోల్ బాటిళ్ళు లాక్కునేందుకు ప్రయత్నించిగా ఇరువర్గాల మధ్య పెనుగులాట చోటుచేసుకుంది. అనంతరం సంఘటన స్థలానికి ఎస్ఐ రావడంతో ఎస్ఐను సస్పెండ్ చేయాలని దురదపాడు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సిఐ నాగరాజు బాధితులను వారించే ప్రయత్నం చేసి వారి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినలేదు. గొడవ మరింత ఉద్రుతంగా మారడంతో అటుగా వెళుతున్న పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ బాధితుల వద్ద ఆగి బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి ఇవ్వాలని విచార ణ చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు బాధితులు శాంతించి ఆందోళన విరమించారు.

**సాయి కిషోర్ రెడ్డి వివరణ :** పేకాట ఆడుతున్నా వారిని పట్టుకోవడానికి వెళ్ళాము. వారు పరిగెడుతుంటే వెంటపడి పట్టుకున్నాము. గతంలోనూ వీళ్ళు పేకాడుతూ దొరికారు కేసులు నమోదు చేసి బైండ్ వర్ చేసాము. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం స్టేషన్ ముందు ఆందోళన చేశారు. నా డ్యూటీ చేశాను.

# జూన్ 2 నుండి ఇందిరమ్మ జీవిత భీమా పథకం: భట్టి

**దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

జగ్గారం గ్రామంలో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధికార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.5 కోట్ల రూపాయలవ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. విక్రమార్క మాట్లాడుతూ సబ్ స్టేషన్ల సంఖ్య పెంచడం ద్వారా రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. గండుగుల పల్లి గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధిచేస్తున్నామనివెల్లడించారు. పట్టాలు పొందిన గిరిజన రైతులకు విద్యుత్ అందుబాటులో లేని ప్రాంతాల్లో "ఇందిరా సౌర జల వికాసం" పథకం ద్వారా సోలార్ విద్యుత్‌తో పాటు బోర్లు, లింకులర్లు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పేద

కుటుంబాలకు భరోసా కల్పించేందుకు



రూ.5లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌తో "ఇందిరమ్మ జీవిత భీమా" పథకాన్ని ఈ ఏడాది జూన్ 2న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 20 లక్షల మందివిద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. అశ్వారావుపేటలో నిర్మించనున్న పాఠ శాల భూమిపూజకు స్వయంగా హాజరవుతానని తెలిపారు. అశ్వారావుపేటకు నూతన విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, విద్యుత్‌శాఖ అధికారి వరుణ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ రైతు సంఘం మహాసభలు జయప్రదం చేయండి



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో నిర్వహించే ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య సంఘ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో మండల అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో పుల్లయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణ కొబ్బరి బోర్డు ఏర్పాటు, పామాయిల్ రీఫైనరీ ఏర్పాటు పై తీర్మానాన్ని ప్రవేశ పెట్టి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సీసం రాము, కలపాల భద్రయ్య, మడకం శాంతి, మడివి దుర్గారావు, నారం అప్పారావు, నారం సీతమ్మ, సంతపురిచన్నారావు, జల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఖమ్మంలో బిఆరఎస్ పార్టీ మినీ ప్లీనరీ

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



బిఆరఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 19న ఖమ్మం పట్టణంలోని మమత కాలేజీ గ్రౌండులో బిఆరఎస్ పార్టీ మినీ ప్లీనరీని నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని నియోజకవర్గ పార్టీఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ క్రమంలో బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ మినీ ప్లీనరీకి బిఆరఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆరఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు సూచనల మేరకుఅశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల అధ్యక్షులు ,టౌన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, వార్డ్ సభ్యులు, మహిళా నాయకులు, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ మినీ ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.

## న్యాయమూర్తికి వీడ్కోలు సత్కారం



**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జిల్లా న్యాయమూర్తి పదవీకాలం ముగియనున్న సందర్భంగా, దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్, కార్యదర్శి లక్కినేని నరేంద్ర , ఈసీ సభ్యులు గోళ్ల భవాని కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్ న్యాయమూర్తి సేవలను కొనియాడారు. దమ్మపేట కోర్టు స్థాపనలో న్యాయమూర్తి కీలక పాత్రను గుర్తుచేసుకుంటూ, జిల్లా ప్రజలకు న్యాయం అందించడంలో చేసిన విశేష సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పౌష్టికాహారము తీసుకునేలా ప్రోత్సహించాలి

**అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం**

**రాజలింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్**

ఏన్కూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

చిన్నారులు..గర్భిణీలు..బాలింతలలో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సహించాలని రాజలింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్ అన్నారు.మండల పరిధిలోనిరాజలింగాల గ్రామపం చాయతీ పరిధిలోని అంగన్వాడి 1..2.సెంటర్ లో ఎనిమిదోవ పోషణ్ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.భవాని అధ్యక్షతన నిర్వహించడం జ రిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి నవీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ..గర్భిణీ మ హిళలు తీసుకోవలసిన పోషక ఆహారం గురించి..పిల్లలకు అందాల్సిన పౌష్టి కాహారం గురించి వివరించారు.గర్భిణీ మహిళల్లో



రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు..పండ్లు.. ఆకుకూరలు..చిరుధాన్యాలు..పాలు సమృద్ధిగా తీసుకోవాలని ఆయన సూ చించారు.ప్రతి ఒక్కరూ కూడా ఆకు కూ రలు..చిరుధాన్యాలను వాడటం వ లన ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన తె లిపారు.పిల్లలకి బయట జింక్ ఫుడ్ పెట్టొద్దని..ఇంట్లో తయారు చేసిన పౌష్టి కాహారము మాత్రమే పెట్టాలని ఆయ న సూచించారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్ వై జర్ భవాని మాట్లాడుతూ.. ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఆమె అ న్నారు.గర్భిణీ మహిళలు..పిల్లలు క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్ కు వచ్చి బలమైన పౌష్టికాహారం తీసు కోవాలని..అదే విధంగా జాగ్రత్తలు గురిం చి ఆమె వివరించారు.పౌష్టికాహార లోపాన్ని అధికమించేందుకు గర్భిణీ మహి ళలు..బాలింతలు ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలోనే అంశాల పై వారికి సంపూర్ణ అవగాహన క ల్పించారన్నారు.గర్భిణీలు..బాలింతలు ప్ర భుత్వ అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆ మె సూచించారు.వాటి ద్వారా ఆరోగ్యముగా ఉండటమే కాకుండా..శిశువుల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.అలాగే చిన్నారు ల బరువు..ఎత్తును క్రమం తప్ప కుండా పరిశీలిస్తూ..వారి ఆరోగ్యం పై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె పేర్కొన్నారు.పోషణ్ పక్వాడ కార్య క్రమంలో భాగంగా..బండి సరిత గర్భిణీ మహిళకి అంగన్వాడీ సెంటర్ లో శ్రీ మంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉ ప సర్పంచ్ తిరపయ్య,వార్డు సభ్యులు మానస, ప్రియాంక,పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ,అంగన్వాడీ టీచర్స్ భూమా నరసమ్మ,దొడ్డ సరిత, ఆశ వర్కర్ మద్దెల నరసమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలోని పోషకాలు

కారేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త



శరీరం ఎదుగుదలను ప్రధానంగా చిరుధాన్యాలలోనే పోషకాలు ఉంటాయని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ సూపర్వైజర్ మాలతి కుమారి అన్నారు. సింగరేణి మండలం రావోజి తండా గ్రామపంచాయతీలో పోషణా ప ఖ్వాడ, కార్యక్రమం బుధవారం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ అంగన్వాడీ సూపర్వైజర్లు మాట్లాడుతూచిరుధాన్యాలలో ఉన్న ప్రోటీన్ విటమిన్స్ మినరల్స్ పోషకాల గురించి వివరించారుతక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలి అనేది తెలిపారు.ప్రతి గర్భిణి అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని టి హెచ్ ఆర్ ఇచ్చే పిల్లలు బాలామృతం అందరూ కూడా పిల్లలకు పెట్టాలని వాటిలో ఉన్న పోషక విలువలు గురించి తెలియ చేయాలన్నారు.వెల్ బేబీ షో నిర్వహించి ఆరోగ్యంగా వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుజ్జి సెక్టార్ సూపర్వైజర్ పి మాలతి కుమారి జిపి సెక్రెటరీకొండపల్లి.అనిల్ కుమార్ఆశా కార్యకర్తలు సుజాత అంగన్వాడీ టీచర్లు క్రిష్ణ వేణి, బిందు, సరోజఇతర తల్లులు, గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు

## రైల్వే లైన్ నిలిపివేయాలి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య కు విన్నవించిన రైతులు**

కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గరిడేపల్లి,మహ బూబాద్ జిల్లా డోర్నకల్ మండలం అమ్మ పాలెం,బంజారా గ్రామాల మీదగా నూత నంగా ఏర్పాటు చేయనున్న ఆర్ఎఆర్ రైల్వే లైన్ నిలిపివేయాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు గరి డేపల్లి గ్రామ రైతులు బుధవారం లిఖిత పూర్వకంగా విన్నవించారు.రైల్వే లైన్ ఏ ర్పాటు వలన తాము విలువైన భూముల ను కోల్పోయే అవకాశం ఉందని,భూము లు కోల్పోతే తమ జీవనాధారం కష్టతరం గా మారుతుందని విన్నవించారు.ఇప్పటి కే ఉన్న రైల్వే లైను పక్కనే నూతన ఆర్ ఓ ఆర్ లైన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చే యాలని కోరారు.రైతుల వినతిపై ఎమ్మెల్యే కనకయ్య సానుకూలం గా స్పందించినట్లు వారు తెలిపారు. రైతులు బట్టు నాను, గుగులోత్ గోపి, బానోత్ మత్రు, బోడ రాజేష్, లక్ష్మణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకహారాలతో సంపూర్ణ ఆరోగ్యంగ్రామ సర్పంచ్ కిషోర్

కారేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త



చిన్నారుల ఆరోగ్య సంరక్షణకై పోషక ఆహారాలతోని సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాంపురం గ్రామ సర్పంచ్ మూడు కిషోర్ అన్నారు సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం అంగన్వాడి కేంద్రం అందుపోషణ పక్కవాడ కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న పోషకాహారం అందరు గర్భిణీలు బాలింతలు పిల్లలు అందరూ తీసుకోవాలని సూచించారు,ప్రతిరోజు గుడ్డు పాలు ఆకుకూరలతో పప్పు ఆకుకూరలతో కూర అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు బాలింతలు,36 సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడి కేంద్రంలోని భోజనం చేయాలని చ, 63 సంవత్సరాల పిల్లలకి బాలామృతం ,గుడ్లు ఇవ్వడం జరుగుతుంది, అన్నారు.ఈ సందర్భంగా గర్భిణీ లకు లకు శ్రీమంతం తో పాటు6 నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన అదేవిధంగా 3 సంవత్సరాల పిల్లలకి అక్షరాభ్యాస చేశారు. ఉప సర్పంచ్ మర్సకట్ల. నాగేశ్వరరావుగాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ టి. గీతా బాయ్, హెడ్మాస్టర్ సిహెచ్. భగవత్గీ స్కూల్ టీచర్ . జీ. రాము సి హెచ్ విద్యా , ఏఎన్ఎం పి. అనసూర్య ,అంగన్వాడి టీచర్లు . తులసి , సుజాత, శ్యామల, శకుంతల, అనిత, ఝాన్సీ తల్లులు తదితరులు పాల్గొన్నారు

## జోగ్గూడెం లో అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న గుగులోత్ రమేష్ నాయక్

కామేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోఅభయాంజనేయ స్వామిని లంబాడ ఐ క్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.అదే విధంగా బావ్ సింగ్ బావ,మేరమా యాడి జన జాతర కు రమేష్ నాయక్ ను భక్తులు, గ్రామస్తులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో లైవ్ ఇ ల్లందు నియోజకవర్గ అధ్యక్షులు ధరావ త్ బాలకృష్ణ నాయక్,గురాజీ ప్రవీణ్ కుమార్,జరపల రవీందర్, ఉక్కు,జరపల రమేష్,బానోత్ రాజ్ కుమార్,అశోక్,జరప ల శ్రీకాంత్,అనిల్,భూక్య విజయకుమార్, సాయికుమార్,పవన్ కుమార్,గ్రామ యూ త్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒ క్కరికి బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.




## మహమ్మద్ జావేద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

వైరా టౌన్ ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



బుధవారం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఖమ్మం పట్టణ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమైన విషయమని. వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సంతాపం తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 7సంవత్సరాలు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించి అప్పటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

## జావేద్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



ఖమ్మం సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ పార్థివదేహానికి నివాళి అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.కాంగ్రెస్ నేత మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా దురదృష్టకరం మహమ్మద్ జావేద్ మరణాన్ని ఎవ్వరు పూడ్చలేనిది కాంగ్రెస్ పార్టీకి ఎన్.ఎస్.యు.ఐ నుంచి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చున్న మంచి నాయకుడు. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని అదేవుడిని ప్రార్థిస్థిస్తున్నాము. అనంతరం వారికి కుటుంబ సభ్యుల మనోధర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వడ్డే నారాయణరావు, పమ్మి అశోక్, స్వర్ణ నరేందర్, రామూర్తి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి దంపతులచే 20 వేలు వితరణ

కారేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త





సింగరేణి మండ లం సీతారాంపురం పంచాయ తీ అనంత రం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అభయ ఆంజనేయస్వామి దేవాలయానికి గాంధీ పురం గ్రామానికి చెందిన ఇరువురు దంపతులు 20 వేల రూపాయలు వితరణగా అందజేశారు.గాంధీపురం గ్రామానికి చెందిన కాపాచంద్రం నిర్మల. సింగం వెంకటేశ్వర్లు సరళ దంపతులు పదివేల రూపాయల వంతున ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులలో తమ వంతు సహకారం అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణపు పనులకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు .




# ఆరోగ్యం, విద్యుత్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి కల్లూరు మండలంలో పర్యటన**



**కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలంగాణ రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం కల్లూరు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆయన పర్యటించారు. కల్లూరులో రూ.10.50 కోట్లతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడంతో పాటు, నారాయణపురంలో రూ.2.75 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ




విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే కొత్తగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- నూతన విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి శంకుస్థాపన
- రూ.7.50 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం
- టీజీ ఎన్పిడిసిఎల్ పెనుబల్లి, తల్లాడ ఉత్పత్తి, నిర్వహణ కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పెనుబల్లిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి

**పెనుబల్లి, ఏప్రిల్ 15,ప్రభాతవార్త**





ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి టీజీ ఎన్పిడిసిఎల్ ద్వారా పెనుబల్లి మండలం తుమ్మలపల్లిలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పెనుబల్లిలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్య రంగాలను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన సబ్‌స్టేషన్ల నిర్మాణం, మరమ్మత్తు కేంద్రాల ద్వారా వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ప్రస్తుత సబ్‌స్టేషన్లపై ఉన్న ఓవర్ లోడ్ తగ్గుతుందని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా వేలాది మంది వినియోగ దారులకు ప్రయోజనం కలగడంతో పాటు విద్యుత్ వోల్టేజ్ నియంత్రణ, పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల సాధ్యమవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యుత్ రంగంలో చేపడుతున్న సబ్‌స్టేషన్లు, మరమ్మత్తు కేంద్రాల నిర్మాణం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని, వేసవిలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. ఆరోగ్య, విద్య రంగాల బలోపేతంతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, డి.ఎం అండ్ హెచ్.ఓ. డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి విజయానికి మూలం అంకిత భావం, క్రమశిక్షణ, సమయపాలన

**కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

ఉద్యోగి విజయానికి మూలం అంకిత భావం, క్రమశిక్షణ, సమయపాలన అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట పుల్లయ్య, హౌసింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర మాజీ సెక్రెటరీ బొగ్గుల వెంకట రామిరెడ్డి అన్నారు. కారేపల్లి ఎస్సై కె. కోడెత్రాసు, దమ్మపేట రేంజ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర రావు లు మార్చి 31 న ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా వారితో పాటు కలిసి చదువుకున్నకల్లూరు ప్రాంతానికి చెందిన మిత్రులు అందరూ కలిసి వెలమర్తి ప్రసాద్ అధ్యక్షతన బుధవారం కల్లూరులో అమీరుద్దీన్ ఇంటి ఆవరణలో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న వారి చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ మాతో పాటు యుపిఎస్ కల్లూరు నుండి జూనియర్ కాలేజ్ లో ఇంటర్ వరకు క్రమ



శిక్షణ తో విద్యను అభ్యసించి పోలీస్ శాఖ లో, అటవీ శాఖ లో వారికి అప్పగించిన విధులను అంకిత భావం తో నీతిగా, నిజాయితీగా పని చేసి మార్చి31 న ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా మా చిన్న మిత్రులం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి బాల్య మిత్రులు అన్నం రాజు,శ్రీనివాస్ రావు, ఉస్మాన్, సుబ్బారావు, గురజాల,నాగేంద్ర, కనకా చారి, చందూ ,సుందర్ రావు,ప్రభాకర్ శంకర్ రావు, ఖాద్రీ, మోహన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**- విద్యార్థులకు అవగాహన, ర్యాలీలు, ప్రతిజ్ఞలు**

**- మండల అధికారులు రోజువారీ కార్యక్రమాలు**

**జూలూరుపాడు ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**



ప్రయాణాల రాకపోకలు, పలు అవసరాల కోసం ప్రజల వాహనాల వినియోగం ఎక్కువైంది. వాహనాలను నడిపే సమయంలో చాలా మందికి నిబంధనల గురించి అవగాహన లేకపోవడం, అతివేగం, నిరక్ష్యంగా వ్యవహరించడం వంటి పలు కారణాల వలన నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల్లో సంఘటనా స్థలాల్లోనే ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వ యంత్రాంగం హెచ్చరికలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ఉపయోగం లేకుండా పోతుంది. వాహన ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక అనే బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో మరింత అవగాహన కలిగించేందుకు కూడా దృష్టి సారించింది. గత వారం రోజులుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల అధికారులు సిబ్బందితో కలిసి పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా బుధవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా, ప్రమాణాల నివారణ అంశంపై యంత్రాంగం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ తర్వాత మండల కేంద్రంలో ర్యాలీతో పాటు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్ద తల్లిదండ్రులతో కూడా చర్చించాలని కోరారు. ఎంపీడీవో తాళ్ళూరి రవి మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రతపై అవగాహనతో సరైన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ లు ధరించాలని కోరారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ 18 ఏళ్ళలోపు బాల, బాలికలు, లైసెన్సు లేకుండా వాహనాలను నడుపుటకు అర్హత లేదని, అర్హత లేని వారు డ్రైవింగ్ చేసినట్లయితే చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంఈఓ జుంకిలాల్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి మాట్లాడుతూ ప్రతి పౌరుడు వాహనాలను నడిపేటప్పుడు నిబంధనాలను పాటిస్తూ, జాగ్రత్తగా నడపాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేక్ ఖాదర్ మియా, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# 18న డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:**

భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న భారీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ తెలిపారు. ఈ జాబ్ మేళాలలో విజయ బయో ఫెర్టిలైజర్స్, అక్షయ హెచ్ఆర్ సర్వీసెస్, వారు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. పదో తరగతి నుంచి ఐటీఐ, డిగ్రీ, సాంకేతిక అర్హతల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగి అన్ని అర్హతల సర్టిఫికెట్లతో 18న ఉదయం 10 గంటల నుంచి హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో పని వేళల్లో సంప్రదించాలని కోరారు.

# అవమానించడంతో వృద్ధుడి ఆత్మహత్య

**దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

నలుగురిలో జరిగిన అవమానాన్ని భరించలేక, మనస్తాపంతో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దమ్మపేట మండలపరిధిలోని లచ్చాపురంలో బుధవారం జరిగింది .ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లచ్చాపురం గ్రామానికి చెందిన పొలిమేర వెంకటేశ్వరరావు (60) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన తిరువీధుల జేమ్స్, గద్దల వెంకటరమణ కలిసి వెంకటేశ్వరరావు నివాసంలోకి వెళ్లి ఇంట్లో ఉన్న వెంకటేశ్వరరావు కాలర్ పట్టుకుని ఈడ్చుకుంటూ వీధిలోకి తీసుకువచ్చి గ్రామస్తులందరూ చూస్తుండగానే ఆయనపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా, ఒంటిపై ఉన్న దుస్తులను తొలగించి అత్యంత అమానుషంగా ప్రవర్తించారు. విచక్షణా రహితంగా నిందితులు చేసిన అరాచకంతో వెంకటేశ్వరరావు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. నలుగురి ముందు జరిగిన ఈ అవమానాన్ని తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది తన ఇంటి వెనుక ఉన్న రేకుల షెడ్డులో ఇనుప రాడ్డుకు తాడుతో ఉరేసుకొని మృతి చెందాడు . మృతుని కుమారుడు పొలిమేర తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# . విద్యార్థి దశనుంచే సత్ప్రవర్తన కలిగి ఉండాలి.




**కూసుమంచి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) :**

విద్యార్థిదశనుంచే ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలకేంద్రంలోని జేవీఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అలైవ్..అరైవ్ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో గొప్పగా రాణించాలన్నారు. ప్రస్తుత సమాజం మత్తుపదార్థాలపై మక్కువ చూపిస్తున్నారని, అది నేరపూరితమైన ఆలోచనలకు దారితీస్తుందని, తద్వారా భవిష్యత్ నాశనం అవుతుందని అవగాహనకల్పించారు. విద్యార్థులుగా ఉన్నప్పుడు దేశసంపదగా వర్ణించబడే వారు...చెడు అలవాట్లవల్ల దేశ ద్రోహులుగా తయారు కావద్దని హితవుపలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బస్సు డ్రైవర్లకు పలు పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. కళాశాల యాజమాన్యం అనునిత్యం అప్రమత్తంగా ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, ఇతర సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జావిద్ మృతి పార్టీకి తీరని లోటు

**నేలకొండపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**



తెలంగాణ పీసీసీ మెంబర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జావిద్ ఆకస్మిక మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం జావిద్ కు సంతాపంగా పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు జావిద్ చిత్రపటంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, మైసా శంకర్, పసుపులేటి ఉపేందర్, నెల్లూరు భద్రయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, కొమ్మూరి నరేష్, కడియాల నరేష్, చెరుకు రంగయ్య, గుడపాటి ముక్కంటి, కరుణాకర్ , కొమ్మనబోయన సీత, రాయపూడి శ్రీనివాసరావు,మైనార్టీ నాయకులు సుబాన్ మియా, మహబూబ్ అలీ, మీరాసాహెబ్, షాకిర్, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు పంచాయతీ నిధులు అవకతవకలపై ఆర్టీఐ దరఖాస్తు-

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15(ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో గ్రామపంచాయతీ నిధులు వ్యవహారాలపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మెట్టు శ్రీను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) చలన్ కట్టిన రసీదు గ్రామ కార్యదర్శికి సమర్పించారు. గ్రామంలో 2023 సంవత్సరం లో కంప్యూటర్ ఆపరేటర్ లేకపోయిన నెల జీతం చెల్లించడనే ఆరోపణలపై వాటికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తూ ప్రతి ట్యాంకర్ కు 500 రూపాయలు వసూలు చేస్తున్నారని, ఆ వసూళ్లకు సంబంధించిన రసీదులు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఎంతమందికి పింఛన్లు వస్తున్నాయి, అర్హులకు పింఛన్లు రాకపోవడం, అనర్హులకు కొందరికి పింఛన్లు వస్తున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. దీనిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారో వాటికి సంబంధించిన రసీదులు, ఖాతా స్టేట్మెంట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ నుంచి వచ్చే నిధుల వివరాలు, ఆనిదులతో చేసిన అభివృద్ధి వివరాలు ఇవ్వాలని ఆర్టీఐలో కోరారు. సమర్పించిన ఆర్టీఐ దరఖాస్తుకు సకాలంలో సమదానం ఇవ్వాలని కార్యదర్శిని కోరినట్టు తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ


**కూసుమంచి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) :**



కూసుమంచి అగ్నిమాపక కేంద్రం అధికారులు వేసవికాలంలో ప్రజలకు ప్రమాదాల నివారణ పై ఈనెల 14 వ తారీకు నుండి 20వ తారీకు వరకు అగ్నిమాపక వారోత్స వాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బుధవారం రోజు వారు రూపొందించిన గోడపత్రికను భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఈ ఫలితాల్లో జిల్లాలోనే టాపర్గా నిలిచిన విజయభాను

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



ప్రభుత్వం బుధవారం ప్రకటించిన సిబిఎస్ఈ ఫలితాల్లో తల్లాడ పంచాయితీ శివారు నారాయణ పురంకు చెందిన రెడ్డెం విజయభాను జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఖమ్మం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా విజయభాను 500 మార్కులకు గాను 493 మార్కులతో టాపర్గా నిలవడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం తమ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విజయభాను 1 నుండి 7వ తరగతి వరకు తల్లాడలో, 8 నుంచి 10 వరకు వైరాలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చదువుకుంది. తల్లిదండ్రులు రెడ్డెం నారాయణరెడ్డి, అరుణకుమారిలు వ్యవసాయం చేస్తూ కుమార్తెను చదివిస్తున్నారు. విజయభాను మొదటి నుంచి చదవులో రాణిస్తుండగా ఆమె చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో వారి ఆశయాలకు తగ్గట్లు కుమార్తె విజయభాను కూడా కష్టపడి చదివి సిబిఎస్ఈ ఫలితాల్లో జిల్లా స్థాయిలోనే అగ్రభాగన నిలవడం పట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిలు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో రమేష్ దుర్మరణం

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సింహారావుపేట వద్ద బుధవారం తెల్లవారుఝామున ఆర్టిసి బస్సు ఢీకున్న సంఘటనలో మండల సిపిఐ కార్యదర్శి ఒర్సు రమేష్ అక్కడికక్కడే మృతిచెందారు. రమేష్ సిపిఐ కార్యదర్శితో పాటు ఎలక్ట్రీషియన్‌తో పాటు మామిడి తోటల వ్యాపారం చేస్తుంటారు. నర్సింహారావుపేట రోడ్డు ప్రక్కన ఉన్న కుక్కను తాడుతో విప్పుతుండగా వేగంగా వచ్చిన మణుగూరు డిపో ఆర్టిసి బస్సు రమేష్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఎంతో సౌమ్యుడిగా ఉండే రమేష్ సిపిఐ పార్టీలో చురుకైన




నాయకుడిగా పనిచేస్తుండటంతో ఇటీవలే ఆ పార్టీ మండల కార్యదర్శిగా అధిష్ఠానం ఎంపిక చేసింది.

**తల్లాడలో విషాదం....**

**సిపిఐ జిల్లా కార్యదర్శి నివాళులు...**

ఒర్సు రమేష్ మరణ వార్త తెలియగానే సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, శింగు నర్సింహారావు, నిమ్మటూరి వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ అధినాయకులు రమేష్ ఇంటికి వెళ్ళి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమానికి ముందు ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతిమయాత్రలో బైక్ ర్యాలీ నిర్వహించి జోహార్లర్పించారు.

**తల్లాడ సర్పంచ్ నివాళులు...**

రమేష్ మరణ వార్త తెలియగానే తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు, రాయల తిరుమలయ్య, రావుల గోపి గౌడ్ తదితరులు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రమేష్ పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. ఎలక్ట్రీషియన్‌గా కూడా గుర్తింపు పొందారు.




# ఆరోగ్యవంతమైన కూరగాయల సాగు చేయాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

రోగ్యవంతమైన కూరగాయల సాగు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు రైతులకు నూరు శాతం రాయితీ పై కూరగాయల విత్తనాల మిని కిట్స్ ను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో యం.రాధ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగులో భాగంగా కూరగాయాల సాగును ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే విత్తనాలతో ఎలాంటి మందులు పిచికారి చేయకుండా సేంద్రియలతో కూరగాయలు పండించాలని ఆమె చెప్పారు. ఆకు కూరలను ఎక్కువగా సాగు చేసుకోవాలని సూచించారు. మండలం లోని రైతాంగం కు దాదాపు 200 మిని కిట్స్ ను అందించినట్లు తెలిపారు. కూరగాయల విత్తనాలు కావాల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ విస్తీరణాధికారి పి.వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో మేలు:

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15(ప్రభాత వార్త)**



హస్నాబాద్ గ్రామంలో సర్పంచ్ కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై కూచిపూడి జగదీష్ బుధవారం ప్రారంభించారు. .వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు, బాటసారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పల్లి వినోద్, వార్డు సభ్యులు మాగి వెంకన్న నాయకులు కీసర సంకీర్తన రెడ్డి, కొవ్వూరు సందీప్ రెడ్డి, మోటపోతుల శ్రీను, పల్లి భాస్కర్, సత్తిబాబు, పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టకు భూమి పూజ

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15(ప్రభాత వార్త)**



మండల పరిధిలోని సుద్దవాగు తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆర్మీ రవి(బానోత్ రవి) బొడ్రాయి ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సర్పంచ్ ఎన్నికల హామీలో బాగంగా ఇచ్చిన హామీను నెరవేర్చేందుకు రవి సిద్ధమై భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం గ్రామ ప్రథమ పౌరుడు బాధ్యత అన్నారు. మా గ్రామంలో గ్రామ రక్షణ కోసం ప్రతిష్టించే బొడ్రాయి ప్రతిష్టకు ముందుగా భూమి పూజను వేదమంత్రాలతో, సబండ వర్ణాలతో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ఇది శీతల యంత్రం అడుగుభాగంలో ప్రతిష్టిస్తే అరిష్టాలు తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, గ్రామ పెద్దలు, నాయకులు అన్ని కుల సంఘాల వారు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలు చెబుతూ.. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం, గ్రామదేవతలు, దుర్గమ్మ జాతర పండుగ తేదీలను తెలిపారు. మే నెలలో21, 22, 23 మూడు రోజులపాటు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి

**గ్రామీణ విద్యుత్ సరఫరా మెరుగుదలకు సబ్ స్టేషన్ కీలకం**

**పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం**

**సబ్ స్టేషన్ శంకుస్థాపనలో ఉపముఖ్యమంత్రి బట్టి**



**సత్తుపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి సాధ్యం అవుతుందని డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈసబ్స్టేషన్ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష ్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని బట్టితెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష ్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందనిఅన్నారు. మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోం దన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని పొంగులేటి తెలిపారు. ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఅవుట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ భీమిరెడ్డి అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాష, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళ సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, డి ఈఈరాములు, తహసీల్దార్ కుందూరు లక్ష్మి , ఎంపీడీఓ, సిహెచ్ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరగాలి...**

**గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు**



**కొత్తగూడెం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. సుజాతానగర్ మండలం మఠ్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మోనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య వంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతుందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్మాణాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి

**తీవ్ర దిగ్భ్రాంతి నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన**

**ఖమ్మం గాంధీచౌక్, ప్రభాతవార్త, ఏప్రిల్ 15**

ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతె వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ

**విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి**

**: జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ – అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు . చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్ – అ లైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి , కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.